APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | బుధవారం | 05-02-2025 | సంపుటి : 15 | సంచిక : 199 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



అడవులు లేనిది అభివృద్ధి లేదు 7లో



స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలి 6లో

# వచ్చాయిలే.. ఇచ్చారులే!

- పార్టీ మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు స్పీకర్ షాక్
- ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు
- లిఖిత పూర్వకంగా సమాధానంపై తాఖీదులు
- 10 మంది ఎమ్మెల్యేల సభ్యత్వంపై బీఆర్ఎస్ న్యాయపోరాటం





**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత బీఆర్ఎస్ నుంచి 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు. దీంతో వారి సభ్యత్వం రద్దు చేయాలని బీఆర్ఎస్ న్యాయపోరాటానికి దిగింది. ఈ క్రమంలో సుప్రీం సైతం వారికి నోటీసులు ఇవ్వడానికి ఎంత సమయం కావాలంటూ స్పీకర్ను మందలించింది. ఈ క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ కార్యాలయం నుంచి నోటీసులు జారీ అయ్యాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ఈ నోటీసులు జారీ చేసినట్లు

మిగతా 2వ పేజీలో...

## టీ కాంగ్రెస్‌లో ఊహించని స్ట్రోక్స్!

- నేతల మధ్య అంతర్గత వివాదాలు?
- కోరి తెచ్చుకున్న సమస్య ఎక్స్ పోల్‌తో కొత్తచిక్కులు.
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ మరో కీలక అంశం
- మంత్రులు, జిల్లా ఇన్‌చార్జ్‌ల సమన్వయ లోపంతో సమస్యలు

2లో

తెలంగాణ కాంగ్రెస్ ప్రస్తుతం అగ్ని పరీక్షను ఎదుర్కొంటోంది. అధికారం చేపట్టిన కొద్ది రోజులకే పార్టీలో అంతర్గత విభేదాలు, అసంతృప్తి పెరుగుతుండటం హస్తం శిబిరాన్ని ఆందోళనకు గురిచేస్తోంది.



# పార్టీల్లో 42 శాతం!

- బీసీల రిజర్వేషన్లపై సర్కారు నిర్ణయం
- కులగణన సర్వేపై సభలో వాడీవేడి చర్చ
- బిసిలకు పథకాల్లో లబ్ది లక్ష్యం
- పార్టీ పరంగా స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తాం
- విపక్ష పార్టీలు ఇందుకు సిద్ధంగా ఉన్నాయా చెప్పాలి
- దేశంలోనే తొలిసారిగా కులగణన సర్వే చేపట్టాం
- నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్ రెడ్డి
- కులగణన సర్వేపై రాజకీయాలు చేయొద్దన్న మంత్రి పొన్నం



**హైదరాబాద్- నీలగిరివార్త :** బిసి కులగణన సర్వేపై తెలంగాణ అసెంబ్లీలో వాడీ వేడి చర్చ జరిగింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేసిన ఆరోపణలను సీఎం రేవంత్‌రెడ్డి తిప్పికొట్టారు. భారాస నేతలు సర్వేలో ఎందుకు పాల్గొనలేదని నిలదీశారు. ఇలా పాల్గొనని నేతలకు సభలో మాట్లాడే అర్హత లేదన్నారు. వారికి మైక్ ఇవ్వొద్దని స్పీకర్‌ను కోరారు. ‘కులగణన సర్వే 50 రోజులు జరిగితే .. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు పద్మారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ సర్వేలో పాల్గొనలేదు. సర్వేలో భూమి వివరాలు చెప్పాలని ఫామ్‌లో ఒక కాలమ్ ఉంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఎవరూ సమాచారం ఇవ్వలేదు. 3.54 కోట్ల మంది సర్వేలో పాల్గొంటే.. ఎమ్మెల్యేలు, ఎంపీలు అందరూ భూముల వివరాలు ఇచ్చారు. కానీ, భూముల వివరాలు అడగ్గానే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు భయపడి సర్వేలో పాల్గొనలేదు‘ అని అన్నారు. గత ప్రభుత్వం సమగ్రసర్వే నివేదికను ఎందుకు బయటపెట్టలేదోచెప్పాలన్నారు. దానిని పబ్లిక్డొమైన్‌లో ఎందుకు పెట్టలేదన్నారు. ఆనాడు అధికారికంగా అసెంబ్లో ఎందుకు పెట్టలేదని బిఆర్ఎస్‌ను నిలదీసారు. ఇదే సందర్భంలో రిజర్వేషన్లకు రాజ్యాంగ సవ–రణ అవసరం కనుక అసెంబ్లీలో తీర్మానం చేసినా లాభం లేదన్నారు. అందుకే పార్టీ పరంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పక్షాన బీసీలకు 42శాతం సీట్లు ఇస్తాం అని ప్రకటించారు. అన్ని పార్టీలు దీనికి కట్టుబడి ఉంటాయా అని ప్రశ్నించారు. రాజకీయాల్లో బీసీలకు మేం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తాం. ఈ మేరకు పీసీసీ అధ్యక్షుడి నుంచి మాట తీసుకున్నా. అన్ని పార్టీలు బీసీలకు 42శాతం సీట్లు ఇవ్వాలి. కులగణన సర్వే డేటాను సంక్షేమ పథకాల విధానాల తయారీకి వాడతాం. 1931 నుంచి ప్రతి పదేళ్లకు ఓసారి జనగణన చేపట్టారు. 2014లో నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత ఇప్పటివరకు జనగణన జరగలేదు. 2021 నుంచి ఇప్పటి వరకు సర్వే చేయకుండా వదిలేశారు. దీనిపై బిజెపి నేతలు ప్రధాని మోడీపై ఎందుకు ఒత్తిడి చేయడం లేదన్నారు. బలహీనవర్గాలకు వారి హక్కులు ఇవ్వడం భాజపాకు ఇష్టం లేదు. ప్రధాని మోదీ .. బలహీనవర్గాలకు ఏదైనా సాయం చేయాలనుకుంటే 2021లో లెక్కించాల్సిన జనాభాను ఇంతవరకు ఎందుకు చేయలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య, రాజకీయ, కులగణన సర్వే నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నివేదికలోని అంశాలను సీఎం వివరించారు. ‘రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే చేయాలని ఫిబ్రవరి 2024లో నిర్ణయం తీసుకున్నాం. కర్ణాటక, బిహార్ సహా వివిధ రాష్ట్రాల్లో జరిగిన సర్వేలను క్షుణ్ణంగా అధ్యయనం చేశాం. సర్వే నిర్వహించే విధానాలపై వివిధ సంఘాలు, మేధావుల అభిప్రాయాలు తీసుకున్నాం. దాదాపు 50 రోజుల పాటు సర్వే జరిగింది. గ్రామాల్లో 66.39 లక్షల కుటుంబాలు, పట్టణాల్లో 45.15 లక్షల కుటుంబాల్లో సర్వే నిర్వహించాం. రాష్ట్రంలో మొత్తంగా 1.12 కోట్ల కుటుంబాల వివరాలు సర్వే చేశాం. సర్వే ప్రకారం ఎస్సీలు 61,84,319 (17.43 శాతం), బీసీలు (ముస్లిం మైనారిటీ మినహా) 1,64,09,179 (46.25 శాతం), ఎస్టీలు 37,05,929 (10.45 శాతం),

మిగతా 2వ పేజీలో...

## బీసీలా..? బీఫాంలా?

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదం
- హన్మకొండ బీసీ రణభేరిలో నిర్ణయం
- రెడ్ల వర్గం నుంచి విడాకులేనని సవాల్
- మరి బీసీలు ఎమ్మెల్సీ ఎన్నికల్లో సత్తా చాటేనా?
- బీసీలకు, బీఫాంల మధ్య రెఫరెండమేనా..?
- బీసీ ఉపాధ్యాయుల తీర్పు చరిత్ర సృష్టించేనా?



**నీలగిరివార్త – పొలిటికల్ బ్యూరో :** రాజ్యాధికారం కోసం బీసీలు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తూనే ఉన్నారు. తరచూ బీసీ నినాదంతో సభలు, సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. రాజకీయాలతో పాటు ఉద్యోగాల్లోనూ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2వ పేజీలో...

### మల్లన్నకు విడాకులు!

- కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్నకు ఉద్వాసన?
- ఆయన మాటల పట్ల పార్టీ నాయకత్వం ఆగ్రహం
- ఇష్టమైనట్టు తిట్టడం, బీసీవాదమే కారణం
- మీరు చూస్తారా? మమ్మల్ని చూసు కోమంటారా?
- పార్టీ నాయకత్వానికి రెడ్డి నాయకుల హుకుం!

2లో

## కేసీఆర్ వ్యాఖ్యలతో ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లలో కలకలం!

- తాజాగా చేసిన కేసీఆర్ వ్యాఖ్యలు
- వాస్తవ పరిస్థితులకు నిదర్శనం
- జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండదా? నిజమేనని నమ్ముతున్న ఉద్యోగులు
- ముమ్మందు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి
- కుండబద్దలు కొట్టినట్లు చెప్పిన కేసీఆర్ ఉద్యోగులు,పెన్షనర్లలో ఆందోళన
- ఉద్యోగులపై పేలిన భారీ బాంబు
- 65 ఏళ్లకు రిటైర్మెంట్ వయస్సు
- అప్పులు పెరుగుతున్నా ఆదాయం సృష్టించే మార్గాల అన్వేషణ సున్నా!
- తెలంగాణ ఆర్థికస్థితి కైలాసంలో పెద్ద పాము మిగినట్లుతయారైంది.



**చెన్నూరి అన్వేషి, నీలగిరివార్త ప్రత్యేకం :** రాజకీయ మేధావి వ్యూహకర్త తెలంగాణను తీసుకువచ్చిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వ ఉద్యోగ వర్గాల్లో కలకలం రేపుతున్న నేపథ్యం. రాష్ట్రఆదాయంభారీగా పడిపోయిన ప్రస్థత పరిస్థితుల్నిబట్టి ముమ్మందు ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి వస్తుంది అని కేసీఆర్ కుండబద్దలు కొట్టారు. ఆయన చేసిన వ్యాఖ్యలతో ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారుల్లో తీవ్ర ఆందోళన రేకెత–్తుత్తోంది. ప్రస్తుత

మిగతా 2వ పేజీలో...



## వికసిత్ భారత్ తమ ధృడసంకల్పం

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం
- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం
- తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు
- కొందరు సెల్ఫీలు దిగుతూ.. అద్దాల మేడల్లో ఉంటారు
- ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం

2లో

# నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం
- హ్యాట్రిక్ విజయం సాధించాలని ఆప్ పోరాటం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** బుధవారం ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఢిల్లీ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు బుధవారం తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది. ఢిల్లీలోని 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లు రేపు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగుతుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి

మిగతా 2వ పేజీలో...




## కులగణన లెక్కల్లో పొంతన లేదు

- జనాభాను తక్కువ చేసి చూపారన్న విపక్షాలు
- సర్వే తీర్మానంతో సరిపోదన్న బిఆర్ఎస్, బిజెపి
- సమగ్రత లేదన్న తలసాని, పాయల శంకర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన సర్వేపై వాడివేడి చర్చ జరిగింది. కులగణన సర్వే నివేదికలో పొందుపర్చిన అంశాలపై భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్, భారాస ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. కులగణన సర్వేపై కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని భారాస నేత, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ‘గత 15 ఏళ్లలో బీసీ జనాభా అంతగా పెరగలేదని,

మిగతా 2వ పేజీలో...



## నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని

2లో

# మల్లన్నకు విడాకులు!

- కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న ఉద్వాసన?
- ఆయన మాటల పట్ల పార్టీ నాయకత్వం ఆగ్రహం
- ఇష్టమైనట్లు తిట్టడం, బీసీవాదమే కారణం
- మీరు చూస్తారా? మమ్మల్ని చూసు కోమంటారా?
- పార్టీ నాయకత్వానికి రెడ్డి నాయకుల హుకుం!

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై వేటు వేసేందుకు అధిష్టానం రంగం సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. బూతులు తిడితే ఊరుకుంటామా? మాకు పౌరుషాలు లేవా? అంటూ కాంగ్రెస్ ఎంఎల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై మండిపడుతున్నారు కాంగ్రెస్ రెడ్డి నాయకులు. ఇష్టమయినట్టు తిట్టడం ఏమన్నా అంటే బీసీ అనడం మల్లన్నకు పరిపాటి అయ్యిందని రెడ్డి నేతలు గరం గరం అవుతున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. కేవలం మంత్రి పదవి కోసం ఈ దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నాడని మల్లన్నపై అధిష్టానానికి కంప్లైంట్ కూడా చేసినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. మల్లన్న వీడియోలు కూడా అధిష్టానానికి సమర్పించినట్టు సమాచారం అందుతోంది. మల్లన్న ఇంతగా రెచ్చిపోవడానికి రేవంత్ రెడ్డి కూడా ఒక కారణం అని ఫిర్యాదు చేసారట నేతలు. ఈ తరుణంలో దీపాదాస్ మున్షి ముందుకి ఈ పంచాయతి చేరినట్లు చెబుతున్నారు. త్వరలో మల్లన్నతో కూడా మాట్లాడనున్న మున్షి అనంతరం తీన్మార్ మల్లన్న పై వేటు వేసే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. మీరు చూసుకుంటారా? మమ్మల్ని చూసుకోమంటారా?అని రెడ్డి కాంగ్రెస్ నాయకులు హుకుం జారీ చేశారట.

## బీసీలా..? బీఫాంలా?

**మొదటిపేజీ తరువాయి..**
అసెంబ్లీలో తీర్మానం కూడా చేసింది. ఇక అంశాన్ని పక్కన పెడితే.. రాజకీయాల్లో రిజర్వేషన్లు ఇప్పుడు అనివార్యంగా మారాయని తెలుస్తోంది. త్వరలో పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో కనీసం 42శాతం సీట్లు బీసీలకే కేటాయించాలని బీసీ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. రెండు రోజుల క్రితం.. ఫిబ్రవరి 2వ తేదీన నిర్వహించిన బీసీల రాజకీయ యుద్ధభేరిలో కూడా ఈ అంశాన్నే ప్రస్తావించాయి. ఒకవేళ రిజర్వేషన్లు ఇప్పటికిప్పుడు సాధ్యం కాకపోతే.. అన్ని జనరల్ స్థానాల్లో బీసీలు కచ్చితంగా పోటీ చేయాలని నిర్ణయించాయి. మన ఓట్లు మనమే వేసుకోవాలని పిలుపునిచ్చాయి. రెడ్డిల ఓట్లు బీసీలకు అవసరం లేదని సవాల్ చేశాయి. ఈ నెలలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓట్లు బీసీలకే వేయాలని యుద్ధభేరికి పురుడుపోసిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గొంతు చించుకున్నంత పనిచేశారు. సభికులు సైతం సైసై అంటూ జేజేలు పలికారు. ఇక నుంచి ఏ ఎన్నికలొచ్చినా బీసీలు, బీఫాంల మధ్య సవాల్‌గా తీసుకుని బీసీలకే ఓటు పడేలా బీసీలంతా ఐకమత్యంగా ఉండాలని నేతలంతా నినదించారు. ఇప్పటివరకు బాగానే ఉన్నా.. ఆచరణలో ఇది సాధ్యమా? అనే అనుమానాలు సభికులు, సభ నిర్వాహకుల్లో లేకపోలేదు. సభలో జైకొట్టిన వారే.. ఎంతమంది బీసీ వాదానికి కట్టుబడి ఉంటారనేది ఈవీఎంల్లో ఓటు గుట్టు రట్టయితేగానీ బయటపడదు. 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో బీసీలంతా ఏనాడో ఏకమై ఉంటే.. రాజ్యాధికారం ఎప్పుడో బీసీలకు దక్కేది. అందుకు గల కారణాలను పక్కన పెట్టి.. ఇప్పటి వరకు ఒకలెక్క.. ఇప్పట్నుంచి ఒకలెక్క అని గర్జించిన హన్మకొండ బీసీ రాజకీయ యుద్ధభేరి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను ఐక్యం చేస్తుందా? బీసీవాదం నిలబడుతుందా? అనేది ఇప్పుడు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంది.

**పట్టభద్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ మేధావులే..!**
ప్రస్తుతం తెలంగాణలో పట్టభద్రులు, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ కాగా, ఫిబ్రవరి 27 పోలింగ్ జరగనుంది. ఇక ఈ ఎన్నికల్లో ఓటర్లుగా ఉన్నవారంతా చదువుకున్నవారే. డిగ్రీలు, పీజీలు చేసినవారే కాదు, సమాజంలో అత్యంత గౌరవప్రదమైన హోదా కలిగిన ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. దేశానికి అత్యుత్తమ పౌరులను అందించగలిగే గురుతర బాధ్యతల్లో కొనసాగుతున్నారు. ఇక వీరిలో అధిక సంఖ్యలో బీసీలే ఉన్నారు. మరి వీరంతా బీసీ వాదానికి కట్టుబడి ఉంటారా? బీసీ నేతలు ఇచ్చిన పిలుపును వీరు స్వాగతిస్తున్నారా? అనేది ఓటు వేసినంత రహస్యంగా మారింది.

## నేడు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు

**మొదటిపేజీ తరువాయి..**
ఫలితాలను వెల్లడించనున్నారు. మొత్తం ఎన్నికల ప్రక్రియ ఫిబ్రవరి 10 తో ముగియనుంది. ఢిల్లీలోని 70 నియోజకవర్గాల్లో 58 జనరల్ సీట్లు కాగా.. మరో 12 ఎస్సీ రిజర్వ్‌డ్ సీట్లు. మొత్తం 1.56 కోట్ల మంది ఓటర్లలో 83.49 లక్షల మంది పురుష ఓటర్లు కాగా.. 71.74 లక్షల మంది మహిళా ఓటర్లు ఉన్నారు. వారిలో 20 నుంచి 29 ఏళ్ల వయస్సు గల యువ ఓటర్ల సంఖ్య 25.89 లక్షలుగా ఉంది. 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల తొలిసారి ఓటేసే వారి సంఖ్య 2.08 లక్షలు. ఎన్నికల నేపథ్యంలో ప్రత్యేక అవసరాలు ఉన్న వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధికారులు ప్రకటించారు. పీడబ్ల్యూడీ వర్గం నుంచి 79,430 మంది ఓటర్లు ఉన్నారు. ఇక 100 సంవత్సరాలు దాటిన ఓటర్ల సంఖ్య 830 గా ఉంది. 85 ఏళ్ల వయస్సు దాటిన ఓటర్లు 1.09 లక్షల మంది ఉన్నారు. ఢిల్లీలో ట్రాన్స్‌జెండర్ ఓటర్ల సంఖ్య 1,261 గా ఉంది. ఈ ఎన్నికల్లో మరోమారు అధికారం దక్కించుకుని హ్యాట్రిక్ కొట్టాలని ఆప్ భావిస్తోంది. బిజెపి దీటుగా ప్రచారం నిర్వహించింది. కాంగ్రెస్ కూడా ఒంటరి పోరాటం చేస్తోంది. తృణమూల్, సమాజ్‌వాది పార్టీలు ఆప్‌కు మద్దతుగా నిలిచాయి.

## ఉద్యోగులు, పెన్షనర్లలో కలకలం!

**మొదటిపేజీ తరువాయి..**
పరిణామాలు చూస్తుంటే కేసీఆర్ చెప్పిన మాటలు వాస్తవం అవటం ఖాయమని పూర్తిగా విశ్వవిస్తున్నారు అసలు ఏం జరిగింది? కేసీఆర్ చేసిన వ్యాఖ్యల వెనుక వాస్తవం ఏమిటి? అనేది తెలుసుకుందాం.

**ఉద్యోగులపై పేలిన భారీ బాంబు**
సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులతో మాజీ సీఎం కేసీఆర్ సమావేశమయ్యారు. చాలా రోజుల తర్వాత కేసీఆర్ రాజకీయ వ్యాఖ్యలు విమర్శలు చేయడం ఆసక్తికరంగా మారాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు.

**కైలాసంలో పెద్దపాము మింగినట్లు...**
రాష్ట్రఆదాయం.భారీగా పడిపోయిన పరిస్తితి బీఆర్ఎస్ పార్టీ హయాంలో ఆదాయం ప్రతిసంవత్సరం పెరిగితే కాంగ్రెస్ ప్రభుత్వంలో తగ్గిపోతుంది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక తెలిపింది. పరిస్థితులు ఇంకా దారుణంగా మారుతాయి. నాలుగు నెలలు గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది అని కేసీఆర్ సంచలన ప్రకటన చేశారు. జీతాలు ఇవ్వలేని పరిస్థితి అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను నమ్ముతున్న ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు భయాందోళన చెందుతున్నారు. కేసీఆర్ చెప్పింది వాస్తవమేనని ఇటీవల జరుగుతున్న పరిణామాలను గుర్తుచేసుకుంటున్న పరిస్థితి.ప్రభుత్వఉద్యోగులు,పింఛన్ దారుల పరిస్థితి దయనీయంగా మారింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ప్రభుత్వ ఉద్యోగులు గ్రహించారు. ఈ క్రమంలోనే నిరసనలకు దిగారు. ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేశారు కానీ ఎలాంటి మార్పు రాలేదు. ఒకటో తేదీన జీతం అని గొప్పలకు తప్ప చేతలకు లేదని అర్థమైంది.

# టీ కాంగ్రెస్‌లో ఊహించని స్ట్రోక్స్!

- నేతల మధ్య అంతర్గత వివాదాలు?
- కోరి తెచ్చుకున్న సమస్య ఎక్స్ పోల్‌తో కొత్తచిక్కులు.
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ మరో కీలక అంశం
- మంత్రులు, జిల్లా ఇన్‌చార్జ్‌ల సమన్వయ లోపంతో సమస్యలు



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ కాంగ్రెస్ ప్రస్తుతం అగ్ని పరీక్షను ఎదుర్కొంటోంది. అధికారం చేపట్టిన కొద్ది రోజులకే పార్టీలో అంతర్గత విభేదాలు, అసంతృప్తి పెరుగుతుండటం హస్తం శిబిరాన్ని ఆందోళనకు గురిచేస్తోంది. సోషల్ మీడియాలో ఎక్స్ పోల్, ఎమ్మెల్యేల రహస్య సమావేశం కాంగ్రెస్ కు కొత్తచిక్కులు తెచ్చిపెట్టాయి.ఇటీవల కాలంలో ప్రజామద్దతు ఏవిధంగా మారుతోందో అర్థం చేసుకునేందుకు అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో కాంగ్రెస్ ఓ పోల్ నిర్వహించింది. అయితే అందులో 70% పైగా ఓట్లు ఫామ్ హౌస్ పాలన కు మద్దతుగా రావడం పెద్ద చర్చగా మారింది. ఇది బీఆర్ఎస్ హ్యాక్ చేసి చేసిందా? లేక నిజంగానే కాంగ్రెస్‌పై ప్రజా వ్యతిరేకత ఉందా? అనుమానాలు మొదలైన నేపథ్యం.

**కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ!**
దీంతోపాటు మరో కీలక అంశం కాంగ్రెస్ ఎమ్మెల్యేల రహస్య భేటీ. హైదరాబాద్‌లో ఓ హోటల్‌లో 10 మంది ఎమ్మెల్యేలు సమావేశమైన సంగతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఓ కీలక మంత్రిపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, తమ నియోజకవర్గాల్లో తామెవరనేది పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ భేటీ విషయం తెలియగానే సీఎం రేవంత్ రెడ్డి అప్రమత్తమయ్యారు. దీనిపై వివరణ ఇచ్చిన కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, ఇది చిన్న విభేదమని చెప్పినా, అసలు కారణాలు మరేదో ఉన్నాయన్న అనుమానం పార్టీ పెద్దలలో ఉంది.

**మంత్రులు,జిల్లా ఇన్‌చార్జ్‌ల మధ్య సమన్వయ లోపం**
ఇక మంత్రులు, జిల్లా ఇన్‌చార్జ్‌ల మధ్య సమన్వయం లేకపోవడం ఎమ్మెల్యేలకు కష్టంగా మారుతోంది. కొన్ని జిల్లాల్లో స్థానిక మంత్రులు లేకుండానే అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారని, పలువురు ఎమ్మెల్యేలు తమకు సముచిత గౌరవం లభించడం లేదని వాపోతున్నారని సమాచారం. దీనిపై రేవంత్ రెడ్డి తక్షణమే సమీక్ష నిర్వహించారని, విభేదాలను సద్దుమణిగేలా చర్యలు తీసుకునే యోచనలో ఉన్నారని తెలుస్తోంది. పార్టీలో అసంతృప్తిని నివారణకు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పెద్దలు తగిన జాగ్రత్తలుతీసుకుంటున్నా, వర్గపోరు, ఇగోలు అదుపులోకి రాకపోతే, ఇది ప్రభుత్వం పని తీరుపై ప్రభావం చూపించే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్న నేపథ్యం. పార్టీ ఏకతాటిపై కొనసాగాలంటే నేతల మధ్య ఉన్న విభేదాలను త్వరగా పరిష్కరించడం కాంగ్రెస్‌కు పెద్ద సవాలుగా మారింది.

## పార్టీల్లో 42 శాతం!

**మొదటిపేజీ తరువాయి..**
ముస్లిం మైనారిటీలు 44,57,012 (12.56 శాతం) మంది ఉన్నారు. ఈ నివేదికను సంక్షేమ విధానాల తయారీకి వినియోగిస్తాం. జనగణన కంటే పకడ్బందీగా కులగణన చేశాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటికీ స్టిక్కర్ అంటించాం. ఒక ఎన్యుమరేటర్ రోజుకు 10 ఇళ్లకంటే ఎక్కువ ఇళ్లలో సర్వే చేయలేదు. 8 పేజీలతో ఉన్న ప్రశ్నపత్రంలో సమగ్ర వివరాలు నమోదు చేశాం. 76 వేల మంది డేటా ఎంట్రీ ఆపరేటర్లు 36 రోజుల పాటు పనిచేసి డేటా క్రోడీకరించారు. మొత్తంగా రూ. 125 కోట్లు ఖర్చు చేసి సర్వే ద్వారా సమగ్ర వివరాలు సేకరించాం. మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సర్వే చేయించాం' అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వే ఆధారంగా ఆయా కులాల వారికి న్యాయం చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సర్వే దేశానికే దిక్సూచిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. 'భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలకు ఈ సర్వే రోడ్‌మ్యాప్‌లా పనిచేస్తుంది. భావితరాలకు న్యాయం చేయడానికి సమగ్రంగా వివరాలు సేకరించాం. బలహీనవర్గాలకు న్యాయం చేయాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది. బీసీలకు న్యాయం చేసేందుకు చేపట్టాల్సిన పథకాలపై విపక్షాలు సూచనలు చేయాలి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. అంతకుముందు సమగ్ర కులగణన, ఎస్సీ వర్గీకరణ నివేదికలకు తెలంగాణ మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ హాల్లో సుమారు 2 గంటలపాటు క్యాబినెట్ భేటీ కొనసాగింది. ఈ నివేదికలను మధ్యాహ్నం 2 గంటలకు అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. క్యాబినెట్ భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'దేశంలో మొదటిసారి కులగణన చేసి చరిత్ర సృష్టించాం. పకడ్బందీగా సర్వేచేసి సమాచారం సేకరించాం. కులగణన, ఎస్సీ వర్గీకరణకు రోడ్ మ్యాప్ తెలంగాణ నుంచి ఇస్తున్నాం. కులగణన విషయంలో ప్రధానిపైనా ఒత్తిడి పెరుగుతుంది. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో పాటు మంత్రివర్గ ఉప సంఘం, ఏకసభ్య కమిషన్ సిఫార్సుల ప్రకారం ముందుకెళ్తాం. ప్రతిపక్ష నేత సభకు రావాలి కదా! ప్రధాన ప్రతిపక్షానికి బాధ్యత, చిత్తశుద్ధి లేదని వ్యాఖ్యానించారు.

## కులగణన లెక్కల్లో పొంతన లేదు

**మొదటిపేజీ తరువాయి..**
ఎస్సీ, ముస్లింల జనాభా తగ్గినట్లు సర్వే నివేదిక చెబుతోంది. జీహెచ్‌ఎంసీలో 30 శాతం కూడా సర్వేలో పాల్గొనలేదు. అంతేకాకుండా చాలామంది వివరాలు చెప్పలేదు. కేవలం సర్వే చేయించి, తీర్మానం చేస్తే సరిపోదు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు చట్టబద్ధత కల్పించాలి. ఏ కులం జనాభా ఎంతో ప్రభుత్వం వెల్లడించాలి. సర్వేలో 56 అంశాలు ప్రస్తావించారు. అందుకే చాలా మంది వివరాలు చెప్పలేదు. ఫార్మాట్ మార్చి మరోసారి సర్వే చేయించాలి. సర్వే నివేదిక ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని తలసాని కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయ పార్టీలకు బీసీలు గుర్తుకు వస్తున్నారని భాజపా ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఓట్లు పొందేందుకే బీసీ నినాదం అందుకుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెబుతున్న లెక్కలు, రాష్ట్ర జనాభా సంఖ్యకు పొంతన లేదన్నారు. 'ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్ర జనాభా 4.33 కోట్లు అని తెలుస్తోంది. కులగణన సర్వే ప్రకారం రాష్ట్ర జనాభా 3.76 కోట్లుగా తెలుస్తోంది. టికెట్ల కేటాయింపు దగ్గర నుంచే బీసీలకు అన్యాయం జరుగుతోంది. జనాభా ప్రకారం బీసీలకు సగం సీట్లు ఇస్తామని రాజకీయ పార్టీలు చెబుతున్నాయి. గెలుపు అవకాశాలు లేని స్థానాలకు బీసీలను పరిమితం చేస్తున్నారు. కులసంఘాల భవనాలకు స్థలం కేటాయింపులోనూ బీసీలకు అన్యాయం జరుగుతోంది. హైదరాబాద్‌కు 60 కిలోమీటర్ల దూరంలో బీసీ సంఘాల భవనాలకు స్థలం కేటాయిస్తున్నారు. అగ్రవర్ణాల వారి కులసంఘాల భవనాలకు మాత్రం జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో కేటాయించారు. బలహీనవర్గాల విషయంలో కేవలం తీర్మానాలు చేసి వదిలేస్తున్నారు. ఈ సర్వేలో హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని కొత్త పదాలు సృష్టించారు. కోర్టుల్లో కేసులు వేసి బీసీలకు రిజర్వేషన్ల పెంపును జాప్యం చేయాలని చూస్తున్నారు. కోర్టుల పేరు చెప్పి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల పెంపును పక్కకు పెడుతోంది' అని ఆరోపించారు.



## నేడు ప్రయాగ్‌రాజ్‌కు ప్రధాని

**త్రివేణి సంగమంలో స్నానం ఆచరించనున్న మోడీ**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త:**
ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ బుధవారం పాల్గొనన్నారు. ఆయన త్రివేణీ సంగమంలో పుణ్యస్నానం ఆచరించనున్నట్లు సమాచారం. ఈమేరకు ప్రధాని షెడ్యూల్‌ను ఓ సీనియర్ ఐపీఎస్ అధికారి చెప్పినట్లు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. 'బుధవారం ఉదయం 10 గంటలకు ప్రధాని ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ఉదయం 10.45 గంటలకు అరైల్ ఘాట్‌కు వెళ్తారు. ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహాకుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకుంటారు. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య త్రివేణీ సంగమంలో ప్రధాని పుణ్యస్నానం ఆచరిస్తారు. 11.45 గంటలకు బోటులో తిరిగి అరైల్ ఘాట్‌కు వెళ్తారు. అక్కడి నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు వెళ్లి దిల్లీ బయల్దేరుతారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని ఎలాంటి కార్యక్రమాల్లో పాల్గొనబోరని తెలుస్తోంది. కేవలం పుణ్యస్నానం ఆచరించి గంగానదికి పూజలు చేయనున్నారని సమాచారం. దాదాపు గంటన్నర పాటు మోదీ ప్రయాగ్‌రాజ్‌లో ఉండనున్నారు. ఈ క్రమంలోనే నగరంతో పాటు కుంభమేళా వద్ద ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సమాచారం. ప్రధాని వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పాల్గొంటారు. మహా కుంభమేళా ప్రారంభానికి ముందు ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్ వెళ్లిన సంగతి తెలిసిందే. రూ.5500 కోట్లతో పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 144 ఏళ్లకోసారి వచ్చే జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా.. ఫిబ్రవరి 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఇప్పటికే దాదాపు 35 కోట్లకు పైగా భక్తులు కుంభమేళాకు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

## వచ్చాయిలే.. ఇచ్చారులే!

**మొదటిపేజీ తరువాయి..**
అసెంబ్లీ కార్యదర్శి తెలిపారు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోచేరిన 10 మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేశారు. పార్టీ ఫిరాయించడానికి దారి తీసిన కారణాలకు లిఖిత పూర్వక సమాధానం చెప్పాలని ఆ నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ గత కొంతకాలంగా పోరాడుతుంది. సుప్రీంకోర్టు తలుపు కూడా తట్టింది. అంతేకాదు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై నాలుగు నెలల్లో చర్యలు తీసుకోవాలని గతంలోనే తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. అయినప్పటికీ స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో పాటు కనీస సమాధానం కూడా ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీం కోర్టును ఆశ్రయించింది.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అత్యధిక సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్ 38 స్థానాల్లో విజయం సాధించి ప్రతిపక్షానికి పరిమితమైంది. అయితే బీఆర్ఎస్ ఓటమితో పార్టీ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిపై అనర్హత వేటు వేయాలంటూ ఇప్పటికే బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ వేసింది.దీంతో నాలుగు నెలల్లో వారిపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశించించిది అయినా ఈ వ్యవహారం ముందుకు కదలలేదు. దీంతో బీఆర్ఎస్ పార్టీ సుప్రీంలో పిటిషన్ వేసింది. మొదట తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, దానం నాగేందర్పై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ పిటిషన్ వేసింది. ఆ తర్వాత మరో ఏడుగురు కూడా పార్టీ మారడంతో వారిపై కూడా వేటు వేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించింది బీఆర్ఎస్. ఈ క్రమంలోనే స్పీకర్ ను ఉద్దేశించి సీరియస్ అయింది కోర్టు. చర్యలు తీసుకోవడానికి ఎంతకాలం పడుతుందని ప్రశ్నించింది. మొదటి ముగ్గురితోపాటు మరో ఏడుగురి అనర్హతపై ఒకేసారి విచారిస్తామంటూ సుప్రీం కోర్టు తెలపడంతో పాటు కేసును ఈ నెల 10 కి వాయిదా వేసింది.

# వికసిత్ భారత్ తమ ధృడసంకల్పం

- ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం
- రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**
రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్ర్యం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు. అలాగే ప్రధాని తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, కేజ్రీవాల్‌పై పరోక్ష విమర్శలు గుప్పించారు. రాష్ట్రపతి ప్రసంగం బోరింగ్‌గా ఉందంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పరోక్షను ప్రస్తావిస్తూ, పేదల గుడిసెల్లో ఫోటో సెషన్లతో సరదాగా గడిపేవారికి పార్లమెంటులో పేదల గురించి మాట్లాడుతూ చేసే ప్రసంగాలు బోర్‌గానే ఉంటాయని అన్నారు. కొందరు నాయకులు విలాసవంతమైన షవర్లు కోరుకుంటారని, తమ ప్రభుత్వం మాత్రం ప్రతి ఇంటికి నీళ్లు ఇవ్వడంపై దృష్టిసారిస్తుందని కేజ్రీవాల్ విలాసవంతమైన శీష్ మహల్ పై పరోక్ష విమర్శలు గుప్పించారు. ఢిల్లీ నుంచి రూపాయి పంపితే గ్రామలకు 16 పైసలే చేరుతోందని గతంలో ఒక ప్రధాని వాపోయారని, ఢిల్లీ నుంచి గల్లీ వరకూ అప్పట్లో అదే పరిస్థితి ఉండేదని ప్రధాని అన్నారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/11957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త





## మాల్యవంతునిపాడులో పొలం పిలుస్తుంది కార్యక్రమం



మార్కాపురం , ఫిబ్రవరి 4, నీలగిరి వార్త :
మంగళవారం మండలంలోని బొందలపాడు,మాల్యవంతునిపాడు గ్రామాల యందు మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి ఆయన మిరప పంటను పరిశీలించడం జరిగింది. ప్రస్తుతం కోతల సమయంలో రైతులు కొన్ని జాగ్రత్తలు తీసుకున్నపుడే కాయ నాణ్యత బాగుండి, రంగు ఆకర్షణీయంగా ఉండి మంచి ధర లభిస్తుందని ఆయన తెలిపారు. అందులో ముఖ్యంగా కోతకు 20 రోజుల ముందుగా మందులు స్ప్రే చేయరాదని, దాని వల్ల మందుల అవశేషాలు ఉండవని తెలిపారు. బాగా రంగు ఉండి, పక్వానికి వచ్చిన కాయలను కోయాలని తెలిపారు. దీనివలన మిరపకు మంచి ధర లభిస్తుందని తెలిపారు. తదుపరి బొందలపాడు, మాల్యవంతునిపాడు గ్రామాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల్యవంతునిపాడు, బొందలపాడు రైతుసేవాకేంద్రాల సిబ్బంది నాగవేణి, రమణి మరియు ఆ గ్రామాల యొక్క రైతులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం రధసప్తమి సందర్బంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలన



మార్కాపురం, ఫిబ్రవరి 4,నీలగిరి వార్త :
మార్కాపురం టౌన్‌లోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయములో మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జరుగుతున్న మహోత్సవంలో భాగంగా రథసప్తమి సందర్భంగా అక్కడి భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ స్వయంగా పర్యవేక్షించినారు. దేవాలయం ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, రథసప్తమి వద్ద భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. దేవాలయం, రథం వద్ద భద్రత ఏర్పాట్లను పోలీస్ అధికారులతో మరియు ఆలయ కమిటీ సభ్యులతో సమీక్షించి పలు సూచనలు తెలియచేసినారు. దర్శనానికి విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియచేసినారు. జిల్లా ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్సై సైదుబాబు, రూరల్ ఎస్సై అంకమరావు, ఎస్ఐ డాక్టర్ రాజమోహన్ రావు, ట్రాఫిక్ ఎస్సై అహరోను మరియు సిబ్బంది ఉన్నారు.

## చెట్టుకు ఉరేసుకొని అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి



### మృతుడి మృతి పట్ల అనుమానాలు ఉన్నట్లు కుటుంబ సభ్యులు అనుమానం?

దేవరకొండ నీలగిరి వార్త
దేవరకొండ పట్టణములో యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలసంగా వెలుగులోకి వచ్చింది. దేవరకొండ సి ఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని భాగ్యలక్ష్మి నగర్ లో వెంచర్ లో నిర్మానుష్యమైన ప్రదేశంలో యువకుడు చెట్టుకు ఉరి వేసుకొని చనిపోయినట్లు స్థానికులు గుర్తించి పోలీస్‌లకు సమాచారం అందించారు. సంఘటన స్థలముకు చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడు ఉప్పునూతల వెంకటేష్(30) గా గుర్తించారు. మృతుడిని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. మృతిని తమ్ముడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దార్యాప్తు చేస్తున్నట్లు సి ఐ నరసింహులు తెలిపారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ అవగాహన ర్యాలీ నిర్వహణ




కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, పద్మపాణి సొసైటీ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ మరియు లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ సంయుక్తంగా కామారెడ్డిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ ప్రభావం, లక్షణాలు, మరియు ముందస్తు నిర్ధారణ ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులు పోస్టర్లు ప్రదర్శించారు. క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రాణాలను రక్షించవచ్చని విద్యార్థులు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మపాణి సొసైటీ డైరెక్టర్ స్వర్ణలత, లిటిల్ స్కాలర్స్ హై స్కూల్ యాజమాన్యం పున్న రాజేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాలలో ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ నియామకం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
తెలంగాణలోనే మొట్టమొదటి సారిగా ప్రతి పాఠశాల నుండి ఒక చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ను నియమించడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ ప్రిన్సిపాల్, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులకు పోక్సో చట్టం పై ఒక రోజు ఓరియన్టేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియమించబడిన ప్రొటెక్షన్ ఆఫీసర్ పాఠశాలలో పిల్లల పట్ల ఎటువంటి లైంగిక దాడులకు గురికాకుండా వాటిని ప్రారంభ దశలోనే అణిచివేసే క్రమంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనీ వీటిలో భాగంగా జిల్లాలో ప్రతి స్కూల్ నుండి ఒకసారి ప్రొటెక్షన్ ఆఫీసర్ మరియు హెడ్ మాస్టర్ లేదా ప్రిన్సిపల్ సెలెక్ట్ చేసి వారికి మరియు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ రోల్ పైన సేఫ్టీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ చిల్డ్రన్స్ ఇన్ స్కూల్ కాన్సెప్ట్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొట్టమొదటగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కామారెడ్డి లో ఉన్న అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ కి యునిసేఫ్ వారి సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోక్సో చట్టం గురించి ఆ చట్టంలో నిర్దేశితమైన బాధ్యతల గురించి వివరించడం జరిగింది. పాఠశాలలలో సమస్యలు తలెత్తినప్పుడు వాటిని సమర్ధవంతంగా పరిష్కరించే పరిజ్ఞానం హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్స్ కి ఉండాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. వివిధ రకాల వేధింపుల గురించి వివరించడం జరిగింది. జిల్లాలో సమర్థవంతమైన పాఠశాలలను తయారు చేసే దిశగా ప్రతి పాఠశాలలో సిబ్బందికి చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుంది. సీసీటీవీ కెమెరాల పనితీరును ,అన్ని ప్రదేశాలలో కవరేజ్ ఉండే విధంగా చర్య తీసుకోవాలని ఆదేశించారు.ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, విద్యాబోధన ఒకటే కాదని, పిల్లల బాగోగులు చూడాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు. పోక్సో చట్టం పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. లైంగిక వేధింపులకు గురైన వారు తెలియజేయాలని సూచించారు. జిల్లాలో ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అనేవి తెలిసి ఉండాలని అన్నారు. పిల్లల పట్ల లైంగిక దాడులు జరుగకుండా ప్రొటెక్షన్ అధికారి పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ







అధికారిణి ప్రమీల, సి. డబ్ల్యూ.సి. మెంబర్ స్వర్ణ లత, యునిసెఫ్ రిసోర్స్ పర్సన్ డేవిడ్ రాజ్, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి దయానంద్, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు.

## కులగణనలో తప్పుడు లెక్కలు

### బిసిల జనాభాను తగ్గించి చూపిన రాష్ట్ర ప్రభుత్వం

నీలగిరి వార్త, సూర్యాపేట:-
రాష్ట్ర ప్రభుత్వం కులగనున లెక్కలలో బిసిలను తగ్గించి తప్పుగా లెక్కలు చూపించి బీసీలను మోసం చేసిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రైతు బజార్ దగ్గర ఉన్న రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అంబేద్కర్ విగ్రహం ముందు బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి బీసీలను తగ్గించి చూపించిన లెక్కల పత్రములను చెత్త బుట్టలో వేసి నిరసన తెలిపారు.
అనంతరం చలమల్ల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగననలో బీసీల జనాభా తగ్గడం ఓసి జనాభా పెరగడం దారుణమైన విషయమని, ఇది రాష్ట్ర ప్రభుత్వం బీసీలపై చేసిన కుట్ర మోస అని రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన లెక్కలన్నీ కాకి లెక్కలని ఈ రెడ్డి పాలనలో బీసీలను సామాజికంగా రాజకీయంగా అంచివేయాలని చూస్తున్నారని, పెద్ద కుట్ర పన్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014 లెక్కల ప్రకారం 52 శాతం ఉన్న బీసీలను 2024లో 46 శాతానికి బీసీలు ఎలా తగ్గుతారని ఓసీలు ఎలా



పెరుగుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 2014 నుండి 2024 కు 10 సంవత్సరాలలో జనాభా పెరుగుట వస్తున్నది ఇప్పుడు చేపట్టిన లెక్కల ప్రకారం ఓసి లను 16 లక్షలు ఎక్కువగా చూపించడం బీసీలను 25 లక్షల జనాభాను తక్కువగా చూపించడం ఎలా సాధ్యపడుతుందని ఈ యొక్క ప్రభుత్వం తప్పు చేసి కూడా కప్పిపుచ్చుకునే విధంగా లేదని ప్రతి ఒక్కరికి అర్థం అవుతుందని బీసీలను అనుగదొక్కటానికి రేవంత్ రెడ్డి జానారెడ్డి ఉత్తమ కుమార్ రెడ్డి శ్రీధర్ బాబులు ఈ కుట్ర పన్నారని అన్నారు. ఈ లెక్కలు సాంకేతి కంగా లేవని, 2014 నుండి 2024 వరకు పది సంవత్సరాల్లో జనాభా పెరగాలి కానీ తగ్గడం ఎలా సాధ్యమవుతుందని తెలంగాణ రాష్ట్రంలో 2014లో 3, కోట్ల 50 లక్షలు ఉన్న జనాభా 2014 వరకు నాలుగు కోట్లు దాటాల గాని తగ్గడమేందని చిన్నపిల్లకు కూడా అర్థం అవుతాదని ఈ తప్పుడు లెక్కలను చెత్తబుట్టలో వేయాలని రాజ్యాంగ ప్రకారం చట్ట ప్రకారం కులగనన చేసి ఉన్నది ఉన్నట్లుగా లెక్కలు తెలిసి బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు ఇచ్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీసీలంతా ఏకమై బొందబెడతారని అన్నారు, అన్ని బీసీ సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ సర్వే రిపోర్టు తప్పులతడక, కావాలని ఉద్దేశపూర్వకంగా బీసీలకు రిజర్వేషన్లను ఇవ్వవలసి వస్తుందని ఉద్దేశంతో పెద్ద ఎత్తున కుట్రపన్ని బీసీలను తక్కువగా చూపించడం జరిగిందని బీసీ ప్రజలంతా దీన్ని గమనిస్తున్నారని బీసీల అగ్రహానికి గురికాకముందే నీతి నిజాయితీగా ఉన్నది ఉన్నట్లుగా చేయాలని డిమాండ్ చేశారు. సబ్ కమిటీ లో పొన్నం ఉండాల కాని జానారెడ్డిని పెట్టడం దీని వెనుక పెద్ద కుట్ర ఉందని అర్థం అవుతుందని తేటతెల్లమైందని అన్నారు. కాంగ్రెస్ డిఎన్ఏ లోనే బీసీ వ్యతిరేకత ఉందని ఈ లెక్కల్లో లోపాలు ఉన్నాయని అధికారిక నివేదిక ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి భూపతి నారాయణ గౌడ్, బండపల్లి శ్రీనివాస్, బత్తుల దశరథ, జక్కుల రామచందర్ యాదవ్, కోడి లింగ యాదవ్, వైరు విజయకృష్ణ, తండు కృష్ణ, బంటు నాగేందర్ పగిళ్ల వెంకన్న, తాడూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
నులిపురుగుల నివారణ మాత్రను ప్రతీ ఒక్కరికీ అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలలు, కళాశాలలోని విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల్లోని పిల్లలు, బడిబయట ఉన్న పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రను ఫిబ్రవరి 10 న ఆయా పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో అందిం చాలని తెలిపారు. జిల్లాలో 15 వ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించాలని, గత జూన్ 2024 మాసంలో 1-19 వయస్సు గల 2,58,599 మంది పిల్లలకు అల్బెండజోల్ మాత్రను అందించడం జరిగి 102.40 శాతం మందికి అందించామని తెలిపారు. ప్రతీ పాఠశాల, కళాశాలల్లో ఒక నోడల్ అధికారిని నియమించాలనీ తెలిపారు. భోజనం తిన్న తరువాత ఈ మాత్రను పిల్లలకు వేయాలని తెలిపారు. పిల్లలను రక్త హీనత, బరువు తగ్గుదల, తదితర వ్యాధుల నుండి కాపాడాలని తెలిపారు. ఈ



కార్యక్రమం పై గ్రామాలు, పట్టణాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. స్వయం సహాయక బృందాలను సమీకరించాలని అన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.
జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, ఇప్పటివరకు 14 రౌండ్ల కార్యక్రమాలు నిర్వహించామని, ఈ నెల 10 న 15 వ రౌండ్ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని, అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ఈ నెల 17 మిగిలి పోయిన చిన్నారులకు వేయడం జరుగుతుందని తెలిపారు. మాత్ర వేసుకున్న తదుపరి వాంతులు జరిగినచో వెంటనే వారికి వైద్య సేవలు అందించడానికి డాక్టర్ల బృందం, 102, 108, ఆర్బిఎస్కె వాహనాలను సిద్ధం చేయడం జరిగిందని వివరించారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్య మాట్లాడుతూ, ఈ మాత్ర వేసుకోవడం ద్వారా ఎనీమియా, ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఇప్పటికే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, నోడల్ అధికారులను గుర్తించామని తెలిపారు. అవసరమైన ఆల్బెండజోల్ మాత్రలను సిద్ధంగా సమకూర్చడం జరిగిందని తెలిపారు. మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. మాత్ర పంపిణీ రోజున ప్రతీ విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గ్రామ స్థాయిల్లో టాం టాం నిర్వహించుటకు పంచాయతీ అధికారులను కోరడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, మెప్మ పిడి శ్రీధర్ రెడ్డి, గ్రామీణాభివృద్ధి డిపిఎం రమేష్, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా విపుల్ జైన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:
కామారెడ్డి పట్టణానికి చెందిన విపుల్ జైన్ బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా నియమితులయ్యారు. జిల్లా కేంద్రానికి చెందిన విపుల్ జైన్ గతంలో బీజేపీ కామారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శిగా, పట్టణ అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. తనపై నమ్మకంతో స్టేట్ కౌన్సిల్ సభ్యుడిగా నియామకానికి సహకరించిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి విపుల్ జైన్ ధన్యవాదాలు తెలిపారు. తన పై పెట్టిన బాధ్యతాయుతమైన స్టేట్ కౌన్సిల్ సభ్యుని పదవికి నా వంతుగా సక్రమంగా నిర్వర్తిస్తానని విపుల్ జైన్ తెలిపారు.



## మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా భారతి



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
జిల్లా పరిశ్రమల శాఖ ఏడీ భారతికి మైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని మైనార్టీ సంక్షేమ శాఖ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆమెను పలువురు జిల్లా అధికారులు కలిసి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**దళితరత్న అవార్డు గ్రహీత భవన నిర్మాణ కార్మికుల శాఖ మండల అధ్యక్షులు రేణికుంట్ల సాంబయ్య మాదిగ**



ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

ఎల్కతుర్తి మండలంలోని దండేపల్లి గ్రామంలో లక్షల డప్పులు వేల గొంతులు వాల్ పోస్టర్ ఆవిష్కరించిన దళిత రత్న అవార్డు గ్రహీత రేణికుంట్ల సాంబయ్య మాదిగ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా జరిగినటువంటి ఏబిసిడి వర్గీకరణ ఉద్యమంలో సుప్రీంకోర్టు ఆమోదం తెలిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము వర్గీకరణ చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నందున హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7వ తేదీన జరగబోయేటువంటి లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండలంలోని ప్రతి గ్రామం నుండి ఇంటికో మనిషి చంకకు ఒక డప్పు వేసుకొని తరలి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్కూరి రవి బిఎస్పి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్ సన్షైన్ యూత్ అధ్యక్షులు జన్ను మహేష్ జన్ను ఐలయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు..

# డాక్టరేట్ అవార్డు అందుకున్న మాదారం గ్రామానికి చెందిన దళితరత్నకాసాల అంబదాస్

**అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి దళితరత్న డా. కాసాల అంబదాస్**

**గౌతమ బుద్ధుడు, జ్యోతిబాపూలే, డా.,బి.ఆర్.అంబెడ్కర్ స్ఫూర్తిగా సామాజిక ఉద్యమాలకు శ్రీకారం చుడుతలి: డా. కాసాల అంబదాస్**



నీలగిరి /జిన్నారం

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం మాదారం గ్రామానికి చెందిన దళితరత్న కాసాల అంబదాస్, విద్యార్థి దశ నుండి అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతు భారత రాజ్యాంగ హక్కులు ప్రతి పౌరుడికి అందే విధంగా సామాజిక పోరాటలను చేస్తున్న దళితరత్న కాసాల అంబదాస్ కు వీరి సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకంగా హైదరాబాదులోని ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ రిసోర్స్ స్ఫూర్తి అకాడమీ వ్యవస్థాపకులు చైర్మన్ ఆసియా వేదిక అంతర్జాతీయ కల్చర్ రిసర్చ్ యూనివర్సిటీ, కో-ఆర్డినేటర్ లైన్ డా, ఆకుల రమేష్,డా, గూడూరి చెన్నారెడ్డి ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ రిసోర్స్ స్ఫూర్తి అకాడమీ అడ్వైజరీ కౌన్సిల్ చైర్మన్, డా.,కోడెల మంజుల స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా యన్ జి ఓ కో-ఆర్డినేటర్,శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ నేషనల్ లెవెల్ మ్యూజిక్ డాన్స్ వ్యవస్థాపకులు డా.,నక్క కళా అశోక్ చేతుల మీదుగా సిటీ కల్చరల్ సెంటర్ ఆర్టీసీ క్రాస్ రోడ్డు సికింద్రాబాద్ లో నిర్వహించిన కార్యక్రమంలో దళితరత్న కాసాల అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శిబీ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు చేస్తున్న సామాజిక కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసినారు.

దళిత రత్న డా., కాసాల అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, ప్రజాస్వామ్యవాది, స్త్రీల హక్కుల పరిరక్షకుడు, సామాజిక విప్లవ జ్యోతి, పేదల పెన్నిధి, ప్రజా మానవ హక్కుల జనోద్ధారకుడు, డా.,బి.ఆర్ అంబెడ్కర్ స్థాపించిన ప్రధాన మాతృ సంస్థ ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్‌ను 13 మార్చ్ 1927లో నాగపూర్ కేంద్రంగా స్థాపించినారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు స్వర్గీయ ఆది రామకృష్ణ, ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ జాతీయ తాజా మాజీ చైర్మన్ సాయమోల్ల చంద్రయ్య, వైద్యనాథ్ ద్వారా 1988లో తీసుకువచ్చినారు. 1994లో ఈ సంస్థలో సభ్యత్వం తీసుకొని గ్రామ, మండల, తాలూకా, జిల్లా, స్థాయిలలో ఉన్నతమైన పదవులు చేపట్టి ఇప్పుడు రాష్ట్ర నిర్మాణ కార్యదర్శిగా కొనసాగుతు కుల,మత,జాతి, ప్రాంత, లింగ, విభేదాలు లేకుండా ఎవరికైనా రాజ్యాంగం ప్రకారం హక్కులు అందకపోతే వారికి హక్కుల కోసం తెలియజేస్తూ, ప్రజా సమస్య పరిష్కారం కోసం సంఘం ముఖ్య నాయకుల పృధ్భులంతో చట్టబద్ధంగా పోరాటాలు చేస్తూ విజయాలు సాధిస్తున్న నాకు నావెన్నంటూ ఉంటూ నేను తలపెట్టిన ప్రతి సామాజిక ఉద్యమానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తూ, నా విజయాలకు పురుడు పోస్తున్న నా మిత్రుడు నా గురువర్యులు దళిత రత్న డా.ఏర్పుల శ్రీనివాస్,గారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాయొక్క సేవలను గుర్తించి నాకు డాక్టరేట్ అవార్డుకు ఎంపిక చేసి, అవార్డు ప్రదానం చేసిన ఆసియా వేదిక ఇంటర్నేషనల్ కల్చర్ స్ఫూర్తి అకాడమీ వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. చట్టబద్ధమైన ప్రజా ఉద్యమలకు శ్రీకారం చుట్టి సామాజిక పోరాటాలకు ముందుకు వెళ్లడంలో ప్రత్యక్షంగా ప్రోత్సాహాన్ని అందించిన అమ్మానాన్నలు స్వర్గీయ కాసాల పోచయ్య, స్వర్గీయ కాసాల అక్కమ్మ, నాకు చేదోడు వాదుడుగా ఉంటూ నేను చేసే కార్యక్రమాలకు నన్ను ప్రోత్సహిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న నా ధర్మపత్ని: కె.నీరజ, మా కుమారుడు: కె.రోహిత్ కుమార్ మా కూతురు:కె.నిహారిక లకు ఈ డాక్టరేట్ అవార్డును అంకితమిస్తూ ఇక ముందు ముందు నా మీద ఇంకా భారం పెరిగిందని అలాగే ఇంకా కార్యక్రమాలు చేపడతానని సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు పనిచేస్తానని తెలియజేస్తూ నేను తలపెట్టే సామాజిక కార్యక్రమాలు పత్రికల ద్వారా వివిధ ఛానల్ ద్వారా నేను చేసే సేవలను ప్రజలకు చేరవేసి నాకు అనేకమైన అవార్డులు అందుకోవడానికి సంపూర్ణ సహకారం అందించిన మా జిన్నారం మండల పాత్రికేయులకు ఈ సందర్భంగా హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను.

# చైన్ స్నాచింగ్ చేసిన ఇద్దరు దొంగలు రిమాండ్‌కు తరలింపు

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 04:

మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,ఆదేశానుసారంగా మెదక్ డి.ఎస్.పి.నేతృత్వంలో, సీఐమెదక్ రూరల్,ఎస్సై హవేలీ ఘనపూర్,సిబ్బంది పోలీస్‌కానిస్టేబుల్స్ రమేష్, కుమార్, జయానంద్, %వీఎ%.గౌస్‌లతో సోమవారం తేదీ- 03.02.2025 సాయంత్రం అందాజ 06:00 గంటల సమయంలో ఔరం గాబాద్ శివారులోని తీన్ నెంబర్ చౌరస్తా వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా,అనుమానస్పదంగా వెళ్తున్న యూనికాన్ బైక్ %ఋ% 35 2215 గల దానిని ఆపుటకు ప్రయత్నం చేయగా, వారు తప్పించుకొని పారిపో తుండగా వారిని వెంబడించి పట్టుకొని హవేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి విచారించగా,వారు చేసిన నేరాలు ఒప్పుకున్నారు. పైన తెలిపిన ఇద్దరు వ్యక్తులపై మొత్తం 6 చైన్ స్నాచింగ్, కేసులు నమోదయ్యాయని జిల్లా ఎస్పీ తెలిపారు.

# మేకలు,గొర్రెల పెంపకానికి బ్రీడింగ్ ఫారానికి ఉపాధి కల్పన

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో: ఫిబ్రవరి 04:



మెదక్ జిల్లాలో మేకలు,గొర్రెలు జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి ఉపాధి కల్పన లక్ష్యాలను మెరుగు పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం మెదక్ మండలంలోని బాలానగర్ ఏరియా నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి సంబంధించి షెడ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఈ యూనిట్ పెట్టడం ద్వారా రైతుకు ఆర్థిక అభివృద్ధి చేకూరే లాభనష్టాలను,వ్యాపార లావాదేవీలను స్వయంగా బెండే వీణ మహిళా రైతును అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీవాల పెంపకంలో బ్రీడింగ్ ఫారానికి మొదటి దశలో ఉన్న షెడ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకుని యూనిట్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉండా లన్నారు.ఒక కోటి రూపాయల వ్యయంతో ఈ యూనిట్ ప్రారంభించాల్సి ఉండగా.ఇందులో లబ్ధిదారిన వాటా 10 లక్షల కాగా,బ్యాంకు రుణం 40 లక్షలు ఉంటుందని చెప్పారు.యూనిట్ సబ్సిడీ 50 లక్షల లభిస్తుంది అన్నారు. 500 గొర్రెలు లేదా మేకలు 35 పొట్టేళ్లు లేదా మేక పోతులతో కూడిన బ్రీడింగ్ ఫారం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వారికి 'నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ స్కీమ్' ఎంటర్ప్రెన్యూర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద కేంద్ర ప్రభుత్వం రుణ సదుపాయం కల్పించిందన్నా రు.ఔత్సాహకులు వీరు జీవాల (గొర్రెలు, మేకలు) పెంపకంలో అనుభవం కలిగి ఉండాలన్నారు. త్వరితగతిన యూనిట్ ప్రారంభించి ఆర్థిక అభివృద్ధి దిశగా ముందుకు పోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హవేలీ ఘనపూర్ తాజా మాజీ ఎంపీపీ శేరి నారాయణరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఎస్.వెంకటయ్య, డాక్టర్లు లక్ష్మణ్,వినోద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మెడికల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 04:

మెదక్ పట్టణం పిల్లి కోటాల్ లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య విద్యార్థులతో వారి విద్య భోదన వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ కళాశాల క్యాంటీన్ నిర్వహణ, ల్యాబ్ నిర్వహణ,హాస్టల్ వసతుల గురించి ప్రిన్సిపాల్ డాక్టర్.రవీంద్ర కుమార్ కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులకు ఏ విదమైన ఇబ్బందులు లేకుండా అన్నీ ఆదునిక సౌకర్యాలతో విద్య భోదన చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట వైస్ ప్రిన్సి పాల్ డాక్టర్ జయ, సూపరింటెంట్ శివదయాళ్, విద్యార్థిని, విద్యార్థులు బోధన సిబ్బంది పాల్గొన్నారు.

# కన్నుల పండువగ కళ్యాణం



గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, ఫిబ్రవరి 4:

గట్టుప్పల్ మండలంలో పద్మశాలి కుల దైవమైన శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవాలయంలో 47వ, వార్షిక బ్రహ్మోత్సవాలు అంగారంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వర, భావనఋషి భద్రావతి స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. ఉత్సవ మూర్తులను అత్యంత సుందరంగా అలంకరించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణతో ఉత్సవాలను ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అవ్వారి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం, మాజీ ఎంపీపీ అవ్వారి గీత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఇడం రోజా, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నామని జగన్నాథం, మాజీ ఎంపిటిసి చెరిపల్లి భాస్కర్, చెరిపల్లి సత్తయ్య, జల్లా షణ్ముఖి, నామని బుచ్చయ్య, జల్ల జగన్నాథం, జల్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ వార్డు ఓటర్ జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన



**జిల్లా అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య**

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:ఫిబ్రవరి 04:

మెదక్ జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రామపంచాయతీ వార్డు వారి ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులకు అవగాహన చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా పంచాయతీ అధికారి యాదయ్యతో కలిసి గ్రామపంచాయతీ వార్డు వారి ఓటర్ జాబితా,బ్యాలెట్ పేపర్స్,బ్యాలెట్ బాక్సులు పోలింగ్ నిర్వహణకు కావలసిన మెటీరియల్ సిద్ధం చేసుకోవడం,సంబంధిత విషయాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు సంపూర్ణ అవగాహన చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో 493 గ్రామపంచాయతీలలో 5,25,478 ఓటర్స్ ఉన్నారని, ఇందులో పురుష ఓటర్లు-2,52,797 ఓటర్లు ఉండగా,మహిళా ఓటర్లు- 2,72,672 ఉన్నారని, అలాగే ట్రాన్స్ జెండర్స్-09 మంది ఉన్నారన్నారు.గత అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించిన ఓటర్ జాబితాను అనుసరించి గ్రామపంచాయతీ ఓటర్ జాబితాను సిద్ధం చేయడం జరిగిందని ఇందులో అనుబంధం 1 అనుబంధం 2 కొత్తగా అనుసంధానం చేయడం జరిగిందని ఇట్టి విషయాలను రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నుండిమామిళ్ళ ఆంజనేయులు, బి.ఎస్.పి.నుండి సిద్ధి రాములు,బిజెపి నుండిచల్ల నరేందర్,సిపిఐ.టీఎం కాలిక్,సిపిఎం నుండి నరసమ్మ సిపిఐ.నుండి విజయలక్ష్మి, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సంపు పనులను పర్యవేక్షించిన మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్



నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :

జనవరి 4:రామగుండం 20వ డివిజన్ లో మంచినీటి సంపు స్లాబ్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన మాజీ కార్పోరేటర్ కన్నూరి సతీష్ కుమార్. ఈ సందర్భంగా కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు రైల్వేస్టేషన్ ఏరియా లోని భరత్ నగర్,తబితా ఆశ్రమం ప్రాంతం,ఎస్ టి కాలని లోని ప్రజలకు తీవ్రమైన తాగునీటి సమస్య ఈ సంపు నిర్మాణంతొ పరిష్కారం అవుతుందని, ఈ నిర్మాణంకు సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఇంఛార్జ్ కమీషనర్ అరుణశ్రీ, మున్సిపల్ ఇంజనీర్లకు ధన్యవాదాలు తెలియ చేస్తూ వచ్చేది ఎండా కాలం కనుక త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని,తద్వారా ప్రజలకు మంచినీటి ని అందించేల చూడాలని కాంట్రాక్టర్ ని కోరడమైనదని అన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 4:

పేద మధ్య తరగతి ప్రజలకు టాక్స్ లేకుండా బంగారు బాటలు వేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ బడ్జెట్ ను రూపొందించడం సంతోషదాయకమని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం చండూరులో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ప్రధానిమోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ కు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడారు 2025, 26 సంవత్సర బడ్జెట్ మోడీ దార్శనికత, స్వావలంబన వృద్ధి శ్రేయస్సుతో కూడిన వికసిత్ భారత్ ఒక రోడ్డు మ్యాప్ లాంటిదని, అభివృద్ధి, పెట్టుబడులు ఆవిష్కరణ లక్ష్యంగా ప్రభుత్వం దూసుకెళ్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం,టౌన్ ప్రెసిడెంట్ పందుల సత్యం, అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ కాసాల జనార్దన్ రెడ్డి, నకిరేకంటి లింగస్వామి, ఎస్సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నేపర్తి యాదగిరి, యువ మోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటీసీ రావిరాల శ్రీను,మండల ప్రధాన కార్యదర్శి పడసనబోయిన శ్రీను, మండల ఉపాధ్యక్షులు జెట్టి యాదయ్య,జిల్లా నాయకులు తడకమల్ల శ్రీధర్, ఇరిగి ఆంజనేయులు, బిజిలి యాదయ్య, పేర్ల గురుస్వామి, యువ మోర్చా పట్టణ అధ్యక్షులు దోటి శివ, యువ మోర్చా జిల్లా నాయకులు వేముల పవన్, గండు శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు చిట్టిప్రోలు వెంకటేశం, తోకల రవీందర్, చేరిపల్లి కృష్ణ, బోయపల్లి కిరణ్, నాయకులు మంచుకొండ సాగర్, తీరందాసు నర్సింహ, తాడిశెట్టి సాయి తదితరులు పాల్గొన్నారు..

# వేములవాడ పట్టణంలో వరి పంట పరిశీలన

**మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్**



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ గ్రామంలో వరి పంట పరిశీలన చేయడం జరిగింది అలాగే ఆన్లైన్లో పంట నమోదు చేయడం జరిగింది వరిలో మొవ్వి పురుగు మరియు అగ్గి తెగులు జింక్ పోషక లోపం గుర్తించడం జరిగింది దీని నివారణకు కార్తప్ హైడ్రో క్లోరైడ్ 4 జి గుళికలు 8 కెజి ఎకరా క్లోరాంత్రని లిప్రోలీన్ 4%+% 4 కిలో ఎకరా క్లోరాంత్రని లిప్రోలీన్ 120 ఎకరా పిచికారీ చేయవలెను అగ్గి తెగులు నివారణకు ట్రైసైక్లోజోలు 120 / ఎకరా పాము పుడా తెగులు హేక్సకనాజోలు 200 ఎమ్మె ఎల్ ఎకరా జింక్ లోపం కోసం జింక్ సల్ఫేట్ 500 గ్రాములు ఎకరా పిచికారీ చేయవలెను అలాగే వరి పొలంలో చవుడు ఉంటే మరియు ఎదుగుదల లోపిస్తే ఎన్.పి.కె 19-19-19 2 కేజీ / ఎకరా పిచికారీ చేయాలి మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ వ్యవసాయ విస్తరణ అధికారి రాజు మరియు రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ కలసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అసెంబ్లీ ఆవరణలో మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చం అందజేశారు పలు విషయాలపై చర్చించారు.

# మన పరిసరాలు మనం శుభ్రంగా ఉంచుకోవాలి కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ ఓపెన్ నాలాలో గురువు నీరు నిండిపోయి దుర్వాసన దోమలు విజయం ఇస్తున్నాయి కాలనీ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ జిహెచ్ఎంసి అధికారులకు సమాచారం ఇచ్చి ఓపన్నాళాలు శుభ్రం చేయించడం జరిగింది. పరిసరాలు శుభ్రం ఉంచుకోవాలి లేని దోమలు విజృంభించినాయి నుంచి అనేక విషరాలు ప్రవర్తాయని కాలనీ ప్రజలకు అవగాహన ప్లాస్టిక్ కవర్లు వ్యర్థ పదార్థాలు ఒప్పన్నాలలో వేయొద్దు అని కలిగించారు కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు మణికంఠ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పేద రోగిని ఆదుకునేందుకు మానవతామూర్తులు స్పందించాలి

## తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణ రావు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త



ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడుతున్న పరసనరసింహ స్వామి, వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన వ్యక్తి ఊపిరితిత్తుల క్యాన్సర్ తో చికిత్స పొందుతున్నాడని ఆయన భార్య మమత తెలంగాణ బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావును ఆశ్రయించగా ఆయన పత్రికలకు మంగళవారం నాడు ఒక ప్రకటన విడుదల చేస్తూ, పేద వాడైనా నరసింహస్వామి వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్నాడని నెలకు లక్ష రూపాయల వరకు ఖర్చు చేయవలసి వస్తుందని ఇలా రెండు మూడు సంవత్సరాలు చికిత్స చేస్తే అతడు బతికే అవకాశం ఉందని మానవత్వం ఉన్న వారంతా ముందుకు వచ్చి ఆ పేద వ్యక్తిని ఆదుకోవాలని మానవతామూర్తులందరినీ కోరుతున్నామన్నారు. సహాయం చేసే దాతలు భార్య మమత నెంబర్ 9848180651 లేదా 995949096 గూగుల్ ఫోన్ పే నెంబర్లు మీ వదాన్యతను ప్రకటించాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకోవాలి

## 45 వ వార్డు మాజి కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ప్రతి ఒక్కరూ టిబి నిర్ధారణ పరిక్షలు చేయించుకుని తమ ఆరోగ్యం పరిరక్షించుకోవాలని సూర్యాపేట 45 వ వార్డు మాజి కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. మంగళవారం నాడు విద్యానగర్ లోని గండూరి రామస్వామి వాటర్ ప్లాంట్ వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టిబి నిర్ధారణ, బిపి, షుగర్ పరీక్షలను గండూరి పావని క్రపాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 2016 లో అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రములో టిబి వ్యాధిని అరికట్టాలనే ఉద్దేశ్యంతో టిబి వ్యాధి పరిక్షలు, నివారణకు ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేశారని, దాని ఫలితంగా టిబి వ్యాధిని 75% వరకు అరికట్టడం జరిగిందని అన్నారు. నేడు కేంద్ర ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో టిబి నిర్ధారణ పరిక్షలతో పాటు బిపి, సుగర్ పరిక్షలను ఉచితంగా చేసి, టిబి పాజిటివ్ వచ్చిన వారికి మూడు నెలల పాటు మందులు ఇస్తారని అన్నారు. టిబి వ్యాధిని ప్రాధమిక దశలోనే గుర్తించాలని లేకపోతే శరీరంలో వ్యాపించి జీర్ణవ్యవస్థ ను దెబ్బతీస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు గండూరి క్రపాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మర్రి లక్ష్మారెడ్డి, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, గుడిపూడి వెంకటేశ్వర రావు, బెజగంఫణి, మిట్టపల్లి రమేష్, బజ్జూరి శ్రీనివాస్, డాక్టర్ శివప్రసాద్, సూపర్వైజర్ ఏకస్వామి, సుష్మ ల్యాబ్ టెక్నిషియన్, ఎస్ పిఎల్ఇ వెంకట్, ఆశా కార్యకర్తలు విజయ, మణెమ్మ, శ్రీలత, కుక్కడపు భిక్షం, సందీప్, కళ్యాణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు



దేవరకొండ నీలగిరి వార్త

శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో రథసప్తమి సందర్భంగా మంగళవారం దేవస్థానంలో మూలవిరాట్ శ్రీ భవాని మృత్యుంజయేశ్వర స్వామి, శ్రీ దుర్గా మాత అమ్మవారికి ప్రత్యేక పంచామృత అభిషేకములు, ఒడి బియ్యం, మహా మంగళ హారతి, నైవేద్యంలు వేదమంత్రాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి యొక్క దివ్యమంగళ ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థానంలో కర్నాటి గోవర్ధన్ - జ్యోతి, కర్నాటి రవికాంత్ - స్రవంతి దంపతులు పూజలో పాల్గొని అనంతరం అన్నదానం నిర్వహించి, దేవస్థానం అభివృద్ధి కొరకు 30 116/- ప్రకటించి ఈరోజు 20, 116/- రూపాయలు, మరియు వనం కిషన్ పద్మారాణి గార్లు 25, 116 రూపాయల నగదును దేవస్థానం అధ్యక్షులు వనం జగదీశ్వర్, కోశాధికారి చేరుపల్లి ఎల్లయ్య గార్లకు చెల్లించారు. దేవస్థానం అభివృద్ధి తోడ్పడిన వారికి దేవస్థానం కమిటీ నుండి నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో రావిరాల చిన్న వీరయ్య, పంగనూరి లింగయ్య, రావిరాల రాజరత్నం, ఆలంపల్లి శ్రీను దంపతులు, పూజారి రవికుమార్ వనం సుజాత, చెరుపల్లి జయలక్ష్మి, గుర్రం విజయలక్ష్మి, పున్న శైలజ, చిలువేరు ముతమ్మ, వనం వసంత, వడ్డేపల్లి గీత, చిటిపోలు కవిత, గంజి యాదేశ్వరి రావిరాల అరుణ లు సూపర్వైజర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పర్యావరణ సదస్సును జయప్రదం చేయండి

## ప్రపంచ పర్యావరణ సంస్థ పిలుపు



శేరిలింగంపల్లి, నీలగిరి వార్త

హైదరాబాదులో ప్రపంచ పర్యావరణ సంస్థ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శుక్రవారం ఏడో తారీఖున ప్రపంచ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో న వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ భద్ర ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి ఆధ్వర్యంలో హెచ్ ఎండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి మండలం దేశ్ముఖి గ్రామంలో ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసిన సదస్సులో అమెరికా నుంచి ప్రపంచ పర్యావరణ సంస్థ గ్లోబల్ చైర్మన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు రాజ్యసభ సభ్యులు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ప్రపంచ పర్యావరణ సంస్థ సలహాదారులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సలహాదారులు చంద్ర కుమార్ రాచకొండ డిసిపి తెలంగాణ యంగ్ జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు టి జితేందర్ రావు కోశాధికారి భారత ప్రభుత్వ ఆహార పంపిణీ సలహాదారులు సభ్యులు రెజ్వన్ ఉపాధ్యక్షులు వినోద్ రెడ్డి ప్రశాంత్ యాదవ్ మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాల హెడ్మాస్టర్ నాగభూషణం హైదరాబాద్ జిల్లా ఆర్డీవో రామకృష్ణ హెచ్ అండ్ ఆర్ బ్లాక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రోగ్రామ్ ఇన్చార్జ్ హరీష్ మరియు వివిధ రంగాల పర్యావరణ ప్రేమికులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయబోతున్నారు కావున పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం అంటే దైవాన్ని సంరక్షించుకోవడమే అన్న లక్ష్యంతో ఈ సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.

# ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

## అన్ని వర్గాల అభ్యున్నతి, అన్ని రంగాలలో దేశాభివృద్ధే కేంద్ర ప్రభుత్వ ధ్యేయం
## ఈ బడ్జెట్ దేశ అభివృద్ధికి ఒక మైలురాయి
## మోదీ పాలనలో దేశాభివృద్ధికి బలమైన పునాది...బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే , ఇంఛార్జి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

శేరిలింగంపల్లి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా, ప్రజారంజక బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి ,నరేంద్ర మోదీ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ లింగంపల్లి డివిజన్, మసీద్ బండ చౌరస్తాలో మోదీ చిత్రపటానికి రాష్ట్ర నాయకులు , జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి పాలాభిషేకం చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే , ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత 2025-2026 మోదీ ప్రభుత్వ 12వ పూర్తిస్థాయి బడ్జెట్ అని, 2014 నుంచి ఎన్నో సంస్కరణలు, ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నారని వాటి ఫలితాలు ఇవాళ స్పష్టంగా కనబడుతున్నాయన్నారు.విద్య, వైద్యం, మౌలికవసతుల రంగంలో ఫలాలు కనబడుతున్నాయన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 95% పథకాలు తెలంగాణకు లబ్ది చేకూరుస్తున్నాయి, రాష్ట్రం అభివృద్ధికి కేటాయింపులు పెంచడం గర్వించదగ్గ విషయమన్నారు, ముఖ్యంగా పేద మధ్య తరగతి వారి కోసం రూ. 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపు, పీఎం ఆరోగ్య యోజన కింద గిగ్ వర్కర్ల కోసం హెల్త్ కార్డులు, దే శ వ్యా ప్తం గా అన్ని జిల్లాల్లో డే కేర్ క్యాన్సర్ సెంటర్లు, వృద్ధి కేంద్రాలుగా పట్టణాల అభివృద్ధికి రూ. లక్ష కోట్లతో ప్రత్యేక మిషన్ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా తెలంగాణకు లబ్ధి చేకూరుతుందని తెలుపుతూ అంతే కాకుండా మోదీ ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ,రాష్ట్రాల వాటా పన్నుల మొత్తాన్ని రూ.27 వేల కోట్ల నుండి రూ.30 వేల కోట్లకు పెంపుకు కృషి చేశారు, హైదరాబాద్‌కు ప్రత్యేక నిధులు అందిస్తూఅర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రూ.10వేల కోట్లు అమృత్ పథకానికి రూ.10 వేల కోట్లు,125 కోట్లు అర్బన్ లోకల్ బాడీస్ అందించింది అన్నారు , ఆయుష్మాన్ భారత్ నిధుల పెంపు70ఏళ్లు పైబడిన వారికి ఆర్థిక స్తోమత సంబంధం లేకుండా వైద్యం అందించడంలోనూ ప్రత్యేక దృష్టి సాధించడమే కాకుండా మహిళా సాధికారతకు ప్రత్యేక నిధులు,రహదారులు ,రైల్వే మార్గాల కొరకు ప్రత్యేక నిధులు భద్రాచలం,మేడారం సమ్మక్క సారక్క ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయింపు బోనాలు,బతుకమ్మ పండుగలకు,కేంద్ర ప్రభుత్వ నిధులు ఇలా మోదీ పాలనలో దేశ అభివృద్ధికి బలమైన పునాది అని అన్నారు, ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగుల గౌడ్, ఎల్లేష్, ఆంజనేయులు సాగర్, కిషోర్, ఆకుల లక్ష్మణ్ , మాణిక్ రావు ,రమణయ్య ,సత్యనారాయణ, శ్రీశైలం కురుమ ,వెంకటస్వామి రెడ్డి,రమేష్ ,శ్రీనివాస్ యాదవ్, రవి నాయక్ ,రాజు ,గణేష్ ముదిరాజ్, శివారెడ్డి, బాబు ముదిరాజ్, ప్రేమ్, శ్రీనివాస్ యాదవ్, కుమార్ యాదవ్, రాయల్, మొదలగు వారు పాల్గొన్నారు.

# వేదాంత భజన మందిరంలో ఘనంగా రథసప్తమి వేడుకలు



## సూర్యప్రభ వాహనంపై ఊరేగిన శ్రీరామ చంద్రమూర్తి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరిపై వుండాలని వేదాంత భజనమందిరం చైర్మన్ రాచర్ల వెంకటేశ్వర రావు అన్నారు. సోమవారం నాడు బొడ్రాయి బజార్ వేదాంత భజనమందిరం వద్ద రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సూర్యప్రభ వాహనంపై శ్రీ రామచంద్ర స్వామిని పూలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించి, ఆదిత్య హ్రుదయం స్తోత్రం పఠించారు. సూర్య భగవానుకిని నైవేద్యం సమర్పించి, భక్తులకు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు ధరూరి సింగరాచార్యులు మాట్లాడుతూ సూర్య భగవానుడు ఉత్తరాయణం లో ప్రవేశించి తన తీక్షనతను లోకానికి చూపిస్తాడని, వేసవికాలం ప్రారంభం జరుగుతుందని, సూర్యుని ప్రతాపంతో ఎండలు మండిపోయినా తరువాత చల్లని వర్షాలు పడి పంటలు పండి రైతులు సంతోషంగా వుంటారని అన్నారు. పూజా కార్యక్రమాలలో అర్చకులు రాఘవాచార్యులు, రామానుజాచార్యులు పాల్గొన్నారు. అనంతరం సూర్యప్రభ వాహనంపై శ్రీరాముని శోభాయాత్ర ను కోలాట భజనలతో పట్టణ వీధులలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి నకరికంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, చల్లా సత్యనారాయణ, సందీప్, చిల్లంచర్ల సోమేష్, గోరంట్ల సందీప్ వుద్ద శ్రీనివాస్, సోమ రాజా, చిత్తలూరి శ్రీధర్, ఒరాగాని వెంకటరత్నం రెడ్డి, శీలా శంకర్, ప్రేమలత, హేమలత, మౌనిక, రమ, స్వాతి, బిందు, కళ్యాణి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీలో తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫార్సు లేఖలను అనుమతిస్తూ జీవో విడుదల చేయాలి

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు



నీలగిరి వార్త ప్రతినిధి హుజూర్ నగర్ రూరల్:

తిరుమల తిరుపతి దేవస్థానంలో తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను అనుమతిస్తూ టీటీడీ వెంటనే జీవో విడుదల చేయాలని,ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ తూముల వెంకటేశ్వర్లు కోరారు.మంగళవారం హుజూర్ నగర్ లో ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఈ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టిటిడి చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేయడంతో దిగొచ్చిన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ ప్రాంత ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు,ఎంపీల సిఫారసు లేఖలను అనుమతిస్తామని అన్నారని వెంకటేశ్వర్లు తెలిపారు.టిడిపి ప్రభుత్వం సిఫార్సు లేఖలను అనుమతిస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు కావస్తున్నా, దానికి సంబంధించిన జీవో విడుదల చేయలేదని తెలిపారు.దీనివల్ల నేటికీ తెలంగాణ ప్రాంత ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలను తిరుమల తిరుపతి దేవస్థానంలో అనుమతించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,టీటీడీ బోర్డు చైర్మన్ బి ఆర్ నాయుడు చొరవ తీసుకొని వీఐపీ బ్రేక్ దర్శనంలో సిఫారసు లేఖలను అనుమతించడంతో పాటు యాత్రికులకు వసతి గృహ సదుపాయం కల్పించాలని కోరారు.

# కడారి ముసలమ్మ మృతి బాధాకరం

## ముసలమ్మకు నివాళులు
## కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన
## సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్ల నరసింహారెడ్డి



దేవరకొండ నీలగిరి వార్త

సిపిఐ పడమటి పల్లి గ్రామ శాఖ సహాయ కార్యదర్శి కడారి నర్సింహా మాతృమూర్తి కడారి ముసలమ్మ భౌతికాయంపై పూలమాల వేసి నీవాళ్లు అర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి ,ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య, శాఖ సహాయ కార్యదర్శి కాటం గోవర్ధన్,సభ్యులు పల్లా జనార్ధన్ రెడ్డి,కిన్నెర భారీములు,కడారి వెంకటయ్య తదితరులు

# బాసర అఖిల భారత పద్మశాలి నిత్య అన్నసత్రం కార్యదర్శిగా సిరిపోతు శ్రీరాములు నియామకం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన సిరిపోతు శ్రీరాములు మరొక పదవి పొందారు. నిర్మల్ జిల్లాలో గల బాసర పవిత్రమైన చదువుల తల్లి శ్రీ సరస్వతీ మాత వెలిసినటువంటి బాసర పుణ్యక్షేత్రం పద్మశాలి నిత్య అన్న సత్రం కార్యదర్శిగా నియమితులైనట్లు బాసర అఖిలభారత పద్మశాలి అన్నసత్రం నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సిరిపోతు శ్రీరాములు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్య వేదికలో పనిచేస్తూ దేవరకొండ పట్టణ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయ గౌరవ అధ్యక్షులుగా తన బాధ్యతలను నిర్వహిస్తున్నానని బాసర పద్మశాలి నిత్య అన్నసత్రం కార్యదర్శిగా నియామకం చేసిన కులం బాంధవులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్:

మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలో కొలువైన శ్రీ ఆం జనేయస్వామి వారి దేవాలయంలో మంగళవారం రథసప్తమి సందర్భం గా వాహన పూజలు ఘనంగా నిర్వ హించారు దేవాలయ పరివారంతా భక్తుల కోలాహాల నడుమ శ్రీ ఆంజ నేయ స్వామి వారికి ప్రత్యేకంగా స్వామివారికి మాన్యుసూక్తం మంత్రం తో అభిషేకం, సింధూరంతో అలం కరించి నాగవల్లీ దళాలతో సహస్త్ర నామార్చన, అరటి పండ్లను పులిహోర ప్రసాదాలను నైవేధ్యంగా సమర్పించారు తదుపరి ఆరగింపు అనంతరం నీరాజన మంత్రపుష్పం మరియు భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు కార్యక్రమంలో అలహరి నరసింహాచార్యులు మాడుంబై అన్వేష్ కుమారాచార్యులు ,ఈవో టీవి చలపతి గురునాథం కామిశెట్టి సీతారావమ్మ, జగన్నాథం నాగరాజు భక్తులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్



నీలగిరి వార్త హుజూరగర్ రూరల్

ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్ కోరారు.ఈరోజు ఎంపీడీవో ఆఫీస్ ఆవరణలో మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్ల కు మరియు ఆశా కార్యకర్తల శిక్షణా కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు గల పిల్లలు పోషక ఆహార లోపం మరియు రక్తహీనతతో మందకోడిగా ఉంటారని కావున 1నుంచి 19సంవత్సరాల వయసు వారికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలను మింగించను నట్లు తెలియ చేశారు. ఈనెల 10వ తేదీ న అన్ని అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు కళాశాలలో మింగించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పద్మ, పీహె.చ్.ఎన్ఓ. నూర్జహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్ ఇందిరాల రామకృష్ణ, వైద్య సిబ్బంది, అంగన్వాడి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కులగణన సర్వే తప్పుల తడక

**కాంగ్రెస్ బీసీ లపై భారీ కుట్ర**

**నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు**



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కుల గణన సర్వే రిపోర్ట్ తప్పుల తడకగా ఉంది.బీసీ లెక్కలను తక్కువ చేసి అగ్ర కులాల జనాభా ను ఎక్కువ చేసి చూపించడం ఇది బీసీ లని అవమానించడమే అన్నారు.2014 లో బీసీ లు 51 శాతం ఉంటే 2024 లో 46 శాతం ఉంటారా అని ప్రశ్నించారు.బీసీ సబ్ కమిటీ కి బట్టి,పొన్నం ఉండాలి కానీ,ఉత్తమ్ ఎలా ఉంటాడు అన్నారు.ఇక్కడే కాంగ్రెస్ కుట్ర అర్థం అవుతుందన్నారు.కుల గణన పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బిసిలను మోసం చేసింది,ఇది బీసీ వ్యతిరేక ప్రభుత్వం అని,2014 నుంచి 2024 వరకు 21లక్షల మంది బిసిలను తక్కువ చేసి చూపించారన్నారు.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ను కాపాడడం కోసం లేని అగ్రకులాల జనాభా ను చూపించడం పెద్ద కుట్ర అని,బిసిలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించక తప్పదన్నారు.మళ్ళీ బీహార్ తరహా లో రెండో సారి కుల గణన సర్వే చేయాలి అని,బీసీ కుల గణన సర్వే పై ప్రభుత్వం పున సమీక్ష చేయాలని అలా చేయకుంటే కాంగ్రెస్ కు ఇవే చివరి ఎన్నికలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి దయాకర్,కార్యదర్శి ప్రవీణ్,మోహన్ చారి,విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహం నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్నిక

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:



కామారెడ్డి రక్తదాతల సమూహం 2025 సంవత్సరానికి గాను నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఎండి జమీల్ హైమద్, డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ లను ఏకగ్రీవం గా సభ్యులు ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జమీల్ హైమద్, డాక్టర్ పుట్ల అనిల్ కుమార్ లు మాట్లా డుతూ దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని అందజేసిన సంస్థకు పని చేసే అవకాశం లభించడం ఆనందంగా ఉందని భవిష్య త్తులో మరిన్ని రక్తదాన శిబిరాల నిర్వహించి తలసేమియా చిన్నారుల కోసం,అత్యవసర పరిస్థితిలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడం కోసం పనిచేస్తామన్నారు. 2025 సంవత్సరానికి గాను అధ్యక్షులు జమీల్ హైమద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, నిర్వాహ కులుగా డాక్టర్ బాలు,గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ వేద ప్రకాష్, ఉపాధ్యక్షులుగా గంప ప్రసాద్, వెంకట రమణ, సలహాదారులుగాఎర్రంచంద్రశేఖర్‌లు కొనసాగడం జరుగుతుందని పేర్కొన్నారు.

# ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం త్వరలో ప్రారంభం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఐటిడిఎ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను త్వరలో ప్రారంభానికి ప్రణాళికలు రూపొంది స్తున్నందున మ్యూజియం ప్రాంగణం మరియు లోపల ఉన్న సామానులను పూర్తిస్థాయిలో అమర్చి కాళీ ఉన్న ప్రదేశాలలో కళాఖండాలకు సంబంధించిన పెయింటింగ్ డిజైన్ గా వేయించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం నాడు రాత్రి ఐటీడీఏ ప్రాంగణంలోని మ్యూజియమును ఆయన సందర్శించారు. సందర్శకుల కోసం బోటింగుకు ఏర్పాటు చేసిన చెరువులు పరిశీలించారు. ప్రస్తుతం చెరువు మరమ్మత్తుల పనులు పూర్తయినందున దానిలో నీరు నింపి అవి ఇంకిపోకుండా చూడాలని, చెరువు చుట్టూ పరిసరాలలో అందమైన పూల మొక్కలు కూర్చోవడానికి బల్లలు ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియంలోపల ఉన్న వస్తువులను పరిశీలించి పర్యాటకులకు ఆకర్షించేలా అందమైన పెయింటింగ్ డిజైన్స్ వేయించాలని, పర్యాటకులకు తెలిసే విధంగా ప్రతి వస్తువు యొక్క ఆచార వ్యవహారాలకు సంబంధించిన చరిత్ర రాయించాలని అన్నారు. పాతకాలపు గడ్డిగుడిసెలు ఏర్పాటు చేసిన చోట మట్టితో తయారుచేసిన ఫ్లోరింగ్ ఏర్పాటు చేసి అందంగా ముగ్గులు వేయించాలని, పాతకాలపు గిరిజనులు గడ్డి ఇండ్లలో ఏ విధంగా నివసించారో వాటికి సంబంధించిన చిత్రాలను పొందుపరచాలని అన్నారు. పర్యాటకుల సందర్శన కోసం ముస్తాబు చేస్తున్న మ్యూజియం ఆకర్షణ కలిగే విధంగా మ్యూజియంలో కూడా ఎక్కడా ఖాళీ ప్లేస్ ఉన్న గిరిజనులకు సంబంధించిన పెయింటింగ్ తో పాటు గిరిజనులు సమయం దొరికినప్పుడు పెద్దలు కూర్చొని రచ్చబండను కూడా అందంగ తయారు చేయించాలని, ఒక వారం రోజుల్లో పూర్తిస్థాయి పనులు అయిపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డి ఈ హరీష్, మ్యూజియం నిర్వాహకుడు వీరాస్వామి మరియు ఐటీడీఏ కార్యాలయంలోని సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్న మాజీ మంత్రి వనమా



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

తెల్లవారుజామున కొత్తగూడెం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసు వారు అక్రమంగా అరెస్టులు చేసినారని తెలిసింది, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేసినంత మాత్రాన ఏమి సాధించగలరని, ప్రజాస్వామ్యంలో ఈ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తు న్నానని, అరెస్టులు చేసినంత మాత్రాన కరుడుగట్టిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చెదిరిపోరని, మా పోరాటం ప్రజలపక్షనే ఉంటుంది.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి



**నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ యువతకు పిలుపునిచ్చారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలో జరిగిన మండల యువకుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ యువతకు అండగా ఉంటా అని ఆయన భరోసా ఇచ్చారు. యువతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి ఆయన ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినప్పటికి ఏ ఒక్క హామీని అమలు చేయలేదని, అలవి కానీ హామీలతో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. తీరా గెలిచాక ఇచ్చిన హామీ లను తుంగలో తొక్కిందని ఆయన విమర్శించారు. తులం బంగారం, నాలుగు వేల పెన్షన్, రైతు భరోసా రూ.15 వేలు ఇలా అనేక హామీలను విస్మరించిందని ఆయన మం డిపడ్డారు. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతుకులపై ఉక్కుపాదం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజల తరపున పోరాడుతున్న బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు కేసులు పెడుతున్నారని విమర్శించారు. ఎన్ని కేసులు పెట్టినా పేదల కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని స్పష్టం చేశారు. పేదల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తోందని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో స్వర్ణయుగం కొనసాగిం దన్నారు. అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతో పాటుగా గడపగడకూ సంక్షేమ పథకాల ఫలాలను అందిం చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసుగు చెందారని ఆయన విమర్శించారు. ఝూటా హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతపల్లి సుభాష్, రేటినేని ముత్యపు రావు, రమావత్ తులిసిరామ్,ఇస్లావత్ అభిషేక్, బషీర్, హాబీబ్, పీటర్, తదితరులు ఉన్నారు.

# సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా నిర్వహించలేదు

**ఉమ్మడి జిల్లా బీసీ సాధికారత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే పారదర్శకంగా పటిష్టవంతంగా సంపూర్ణంగా శాస్త్రీయంగా జరుగలేదని రాజన్న సిరిసిల్లా మరియు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ పొలాస నరేందర్ వ్యాఖ్యానించారు రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 6 నుండి సుమారు 50 రోజులపాటుగా రాష్ట్రం లో సమగ్ర కుటుంబ కులగణన సర్వే కార్యక్రమాన్ని ప్రతి ష్ఠాత్మకంగా చేపట్టింది.ఇట్టి సమగ్ర కుటుంబ సర్వేలో కుటుంబాల ఆర్థిక రాజకీయ విద్య, ఉపాధి కుల తదితర అంశాల సేకరణపై సమగ్ర సర్వే చేపట్టింది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల సర్వే పారదర్శకంగా పటిష్ట వంతంగా సంపూర్ణంగా శాస్త్రీయంగా జరుగలేదనీ, ప్రభుత్వం ఆధర బాధరగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే అనుకున్న లక్ష్యాలను సాధించలేకపోయిం దని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్య క్షులు పోలాస నరేందర్ అన్నారు సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా సంబంధిత అధికారులు ఇండ్ల వద్దకు వచ్చిన సమయంలో ఉద్యోగరీత్యా వ్యాపారరిత్య వ్యావసాయరిత్య మరియు ఇతరత్రా కారణాల వల్ల ఇండ్లలో యజమానులు లేకపోవడం డోర్ లాక్ ఉ ఒడడం కొంత మంది సమా చారాన్ని ఇచ్చుటకు నిరాకరిం చడం వలన చాల కుటుంబాల వివరాలను అధికారులు సేకరించలేక పోయారని, మిస్ అయిన వారి వివరాలను డోర్ లాక్ ఉన్న వారి కుటుం బాల వివరాలను మళ్లీ ప్రత్యే కంగా సర్వే చేసి వారందరి వివరాలను సేకరించాలని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు అలా డోర్ లాక్ మరియు ఇతర కారణాల వలన మిస్ అయిన వారి వివరాలను సేకరించనిచో అసమగ్రంగా కులగణన గత ప్రభుత్వంలో జరిగిన సర్వేలో బీసీ జనాభా 52 శాతం ఉన్నదనీ,ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర సర్వే లో 46 శాతం ఉండడం హాస్యాస్పదమని మళ్లి సర్వే చేసి బలహీన వర్గాలకు న్యాయం చేయాలని నరేందర్ పేర్కొ న్నారు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు చేసిన రిజర్వేషన్లు, విద్య, ఉపాధి తదితర అంశాలపై చేసిన వాగ్దానాలను నెరవే ర్చాలని ప్రభుత్వాన్ని కోరుతూ, ఈ నెల 6 న వేములవాడలో జరుగనున్న జిల్లా బీసీ సాధికారిత సంఘం సమావేశంలో బీసీల సమస్యల పరిష్కారం కొరకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని నరేందర్ అన్నారు.

# శ్రీరక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు

**ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



మెడికవర్ హాస్పిటల్ వారిచే శ్రీరక్ష హాస్పిటల్ వారు నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని పెద్ద సంఖ్యలో సద్వినియోగం చేసుకున్న పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు వేములవాడ పట్టణంలోని శ్రీరక్ష హాస్పిటల్ వారు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 2:30 గంటల వరకు ఉచిత గుండె శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టరు నామాల ప్రదీప్ మాట్లాడుతూ ప్రతిసారి ఇలాంటి అద్భుతమైన కార్యక్రమానికి నిర్వహిస్తున్నాం అని అన్నారు ఈలాంటి చక్కటి అవకాశం సద్వినియోగం చేసుకున్న పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మరియు ఈలాంటి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హాస్పిటల్ సిబ్బందిని ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఇలాంటి కార్యక్ర మాలను పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్విని యోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు మనం ఆరోగ్యంగా ఉంటేనే మన చుట్టూ ఉన్నవారు ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ మాట్లాడుతూ స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్య శిబిరం నిర్వహించామని అన్నారు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవడమే కాకుండా 24 గంటల సేవలు అందిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎత్తు బరువు బిపి ఆర్ బిఎస్ ఇసిజి 2డి ఇకో మరియు డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా నిర్వహిస్తున్నము అని తెలిపారు ఇట్టి కార్యక్రమానికి అధిక సంఖ్యలో దాదాపు 200 నుండి 250 పేషెంట్లు వచ్చి వారి యొక్క ఆరోగ్య సమస్యలను మరియు గుండె సమస్యలను ఉచితంగా పరీక్షలు చేసుకొని గుండె నిపుణుల నుండి ఆరోగ్య సమస్యలు తెలుసుకొని దానికి తగిన మందులను డాక్టర్ నుండి పొందినారు సుదూర ప్రాంతాలకు పోకుండా మన పట్టణంలోనే లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన శ్రీరక్ష హాస్పిటల్ డాక్టర్ కి మరియు యాజమాన్యాని కి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మద్యం మాఫియాను అరికట్టాలి, బెల్టుషాపులను నియంత్రించాలి

**భద్రాచలం పట్టణంలోజోరుగా మద్యం దందా..!**

**ఉదయం 6గంటల నుంచే మద్యం అమ్మకాలు మొదలు..**

**సుమారు 400 లకు పైగా మద్యం బెల్టు షాపులు...**

**వైన్ షాపులు పక్కన్నే బెల్టు షాపుల నిర్వహణ..**

**సామాన్యులకు వైన్ షాపుల్లో దొరకని సరుకు అక్కడ మాత్రమే దొరుకుతుంది..**

**బడి,గుడి అనే తేడాలేకుండా ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా బెల్టుషాపులు..**

**బెల్ట్ షాపులకు ఎక్కువ యువకులే..**

**ఉదయం నుంచి మద్యం మత్తులో జోగుతూ మద్యానికి బానిసలుగా మారి అనేక చెడు అలవాట్లకు దారి వెంట పడుతున్న యువత..**




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

భద్రాచలం పట్టణంలో మద్యం దందా మూడు బీర్లు, ఆరు క్వార్టర్లుగా సాగుతుంది.మద్యం సిండికేట్ కౌంటర్ నుండి బెల్ట్ షాపులకు ముఖ్యమైన మద్యం బ్రాండ్ల ను బాటిల్ పై అదనంగా రూ.20 నుండి 30 రూపాయలు ఎక్కువ ధరకు అమ్ముతు సొమ్ముచేసుకుంటున్నారు. మద్యం వ్యాపారులు, వైన్ షాపుల్లో దొరకని బ్రాండెడ్ మద్యం బెల్టుషాపుల్లో మాత్రమే దొరుకుతుందంటే ఈ మద్యం దందా ఏ స్థాయిలో జరుగుతుందనేది స్పష్టంగా అర్థమవుతోంది. ఈ మద్యం దందా ను అరికట్టాలని సామాన్యులకు సైతం మద్యం దుకాణాల్లో అన్ని రకాల మద్యం, ముఖ్యంగా బీర్లు అందుబాటులో ఉంచాలని బెల్టుషాపులను సీజ్ చేసి మద్యం మాఫియా ఆగడాలను అరికట్టేందుకు చర్యలు తీసుకో వాలని అనేక సార్లు పలు పత్రికల్లో, సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ, భద్రాచలం అబ్కారి శాఖ అధికా రులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడరని, ఎవరి పైన చర్యలు తీసుకోవడం లేదని, పట్టణంలోని పలువురు ఈ బెల్టుషాపులపై ఫిర్యాదు చేసిన స్పందించకపోవడంతో పూర్తి ఆధారాలతో జిల్లా స్థాయి అధికారులకు పిర్యాదు చేసేందుకు సిద్ధమౌతున్నారని సమాచారం.

# అధిక శబ్దము కలిగించే బైక్ సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో ధ్వంసం



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందిరా చౌక్ వద్ద,గత నెల రెండు నెలల నుండి పట్టణంలోని వివిధ ప్రాంతాలలో అధికంగా శబ్ద కాలుష్యాన్ని కలిగించే మోటార్ సైకిల్ యొక్క సైలెన్సర్లను తీసి,వాటి యజమానులపై మోటార్ వాహనాల చట్టానికి అనుగుణంగా కేసులు నమోదు చేసి,అట్టి వాహనాల నుంచి దాదాపుగా 65 సైలెన్సర్లను సీజ్ చేయగా,వాటిని ఎఎస్పీ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయడం జరి గింది. తదుపరి ఏఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ అధిక శబ్దాన్ని ఇచ్చే సైలెన్సర్ లను వాడటం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతాయని, శబ్ద కాలుష్యం చేయకూడదని చెపుతూ, ఇకమీదట పట్టణములో గాని,ఇతర ప్రాంతాలలో గాని అధిక శబ్ద కాలుష్యాన్ని కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వాడిన యెడల వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ఐ శ్రీరామ్,ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి నియోజక వర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధి కొరకు ఎస్సీ సబ్ ప్లాన్ గ్రాంట్స్ లో సిసి రోడ్స్ మరియు డ్రెయిన్స్ నిర్మాణా నికి ఐదు కోట్ల రూపాయలు చేయించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌కి నియోజకవర్గ ప్రజల తరపున ధన్య వాదాలు తెలిపిన డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మరియు వివిధ మండలాల అధ్యక్షులు మరియు నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# బి ఆర్ ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు




భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

అసెంబ్లీ సమావేశం సందర్భంగా అసెంబ్లీ వద్ద ఆందోళనకు బిఆర్ఎస్ పిలుపునిచ్చింది అనే నేపథ్యంలో... గత రాత్రి 11 గంటల సమయం లో భద్రాచలం మండల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, యూత్ నాయకులు ప్రదీప్, పుట్టి గోపి లను అదుపులోకి తీసుకున్న పోలీసులు..ప్రజా పాలనలో ముందస్తు నిర్బంధాలను వ్యతిరేకించాలి... బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్...

# ఇండ్లు కాలిపోయిన కుటుంబాలకు చేయూతనిచ్చిన ఎటపాక మండల వైఎస్సార్ సీపీ నాయకులు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఎటపాక మండలం నల్లకుంట పంచాయతీలోఊయిక ఇరమయ్య, తెల్లం రాములమ్మ లు నివాసం ఉంటున్న ఇల్లు నిన్న సాయంత్రం పూర్తిగా అగ్నికి ఆహుతి అవ్వడం జరిగింది. కళ్ళ ముందు ఇల్లు కాలిపోవడంతో చేసేదేమీ లేక నిరాశ్రయులై కట్టుబట్టలతో బయటకు రావడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నాయకులు స్పందించి గౌరవ ఎమ్మెల్సీ అనంత బాబు మరియు మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి దృష్టికి తీసుకెళ్లి వారి యొక్క సహాయ సహకారాలతో, ఎటపాక మండల వైఎస్ఆర్సిపి నేతృత్వంలో ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబాలకు బియ్యం,, నిత్యవసర సరుకులు, మరియు నగదును అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకట రామారావు ( పెద్దోడు), రాష్ట్ర కార్యదర్శి, కురినాల వెంకటేశ్వర్లు ( బుజ్జి) గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, గుండాల ఉపసర్పంచ్ తోట శశి కుమార్, మండల యువజన నాయకుడు ముత్తిపోయిన రాము, ధార రవి కోడూరి నవీన్, ధారా రమేష్, కురసం రాజశేఖర్, తెల్లం నారాయణ, సర్పంచ్ తెల్లం రావులమ్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ముత్యాలమ్మ వారి జాతరకు 'పొదెం'

**- సాంప్రదాయ బద్ధంగా 'పొదెం'కు ఘన స్వాగతం**

**- అమ్మవారికి ప్రత్యేక పూజలు**



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

దుమ్ముగూడెం గ్రామంలో జరుగుతున్న ముత్యాలమ్మ అమ్మవారి జాతరకు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, భద్రాచలం మాజీ శాసనసభ్యులు పొదెం వీరయ్య మంగళవారం హాజరయ్యారు. మేళ తాళాలు, భాజా భజంత్రీలతో జాతర నిర్వాహకులు పొదెం వీరయ్య కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 'పొదెం' ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విరాజిల్లాలని ఈ సందర్భంగా అమ్మవారిని వేడుకున్నట్లు 'పొదెం' వెల్లడించారు. రెండేళ్లకు ఒకసారి నిర్వహించే ముత్యాలమ్మ జాతర విజయవంతంగా జరపటం పట్ల జాతర నిర్వాహకులను గ్రామస్తులను 'పొదెం' ఈ సందర్భంగా అభినందించారు.

# అయ్యో తల్లి కొత్తకొండ బుచ్చమ్మ .

**కన్న పాపానికి రోడ్డు పాలు చేశారు**

**మానవత్వం మా ని జాడ ఎక్కడ.**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాశిబుగ్గ పోచమ్మ గుడి దగ్గరలో నివసిస్తున్న కొత్తకొండ బుచ్చమ్మ వైఫ్ ఆఫ్ నారాయణ వారికి ఇద్దరి కుమారులు ఒక కూతురు కుమారులు కూతురు రామన్నపేటలో ఉంటారు బుచ్చమ్మ నారాయణ కాశిబుగ్గలో 25 సంవత్సరా లుగా నివసిస్తున్నారు. వారు బుచ్చమ్మ వయసు (78) నారాయణ వయస్సు(90) వీరిద్దరూ బీడీల పని చేసుకుంటూ నారాయణ మిషన్ కుట్టుకుంటూ జీవనం కొనసాగించారు అద్దె ఇంట్లో కొడుకులు కూతురు పట్టించుకోవడం వల్ల వారు మానసింగంగా కృంగిపోయారు వారికి చేతగాని స్థితిలో వారు అద్దెకు ఉన్న ఇంట్లో ఓనర్స్ ఇల్లు ఖాళీ చేయించారు వారికి ఎవరు ఇల్లు కిరాయికి ఇవ్వలేదు ఇల్లు కిరాయికి ఇవ్వకపోవడం వల్ల వారి కూతురికి ఫోన్ చేసి చుట్టుప్రక్కల వారు వారితో పంపించడం జరిగింది పంపించిన 15 రోజుల తర్వాత ఆమె భర్త నారాయణ చనిపోవడం జరిగింది ఆ కార్యక్రమాలు అయిపోయిన తర్వాత బుచ్చమ్మను వాళ్ళ కొడుకులు రోడ్డుమీదికి వెళ్ళగొట్టారు ఆ మాకు ఏం చేయాలో అర్థం కాక దీనస్థితిలో బాగా కృంగిపోయింది ఆమెకు ఎవరూ పట్టించుకునే వారు లేరు కొడుకులు పట్టించుకోరు కూతురు పట్టించుకోరు అలాంటి స్థితిలో ఆమె రోడ్డు మీద ఉండలేక తెలిసిన వారి ఇంటి ముందట గాని గద్దెల మీద గాని ఉండడం జరిగింది చుట్టుపక్కల వారు వారి కుమారులకు ఫోన్ చేసిన వాళ్లు స్పందన లేదు ఆమెకు ఏదైనా న్యాయం చేయాలని కోరుకుంటున్నాము బుచ్చమ్మ వాళ్ళ పెద్ద కొడుకు పేరు కొత్తకొండ రవి రెండవ కొడుకు పేరు కొత్తకొండ శ్రీను కూతురు పేరు గట్ల లత

# ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియ



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరో ఫిబ్రవరి 4

నియమించబడిన కమ్మ మహా జన సంఘం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సంఘ సభ్యులతో మాట్లాడి కార్యావర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు.

నామినేషన్ లు వేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.

ప్రెసిడెంట్: కొల్లు రఘు సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్: శ్రీమతి కర్ణాటి రమాదేవి ,జనరల్ సెక్రెటరీ :చావా రాము,జాయింట్ సెక్రెటరీ: వజ్జా శ్రీనివాసరావు,ట్రెజరర్ : శ్రీమతి తుళ్లూరి నిర్మలఈసీ మెంబర్స్

1)తుమ్మలపల్లి నాగేశ్వరావు

2)మొత్కూరు సత్యం

3)శ్రీమతి మేదరమెట్ల స్వరూప రాణి

4)నంబూరి ప్రసాద్

5)డాక్టర్ పోతేనేని భూమేశ్వర్

6)నల్లమల ఆనంద్

7)కోలేటి నవీన్

కోఆప్షన్ మెంబర్స్

1) తాళ్లూరి మురళి కృష్ణ

2) బండి రవికుమార్ నామినేషన్ల కార్యక్రమానికి సంఘం ప్రాథమిక సభ్యులు భారీగా హాజరు అయ్యారు. కేవలం ఒక సెట్ నామినేషన్ మాత్రమే పడటంతో ఈ ఎన్నిక ఏకగ్రీవం అయినట్లే. ఎన్నికల అధికారిగా ప్రముఖ న్యాయవాది నల్లమల నవీన్ చైతన్య, సహాయ ఎన్నికల అధికారిగా మాజీ ఎంఆర్వో ఎం సుబ్బయ్య వ్యవహరించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరు మృతి



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

చర్ల మండలం తాళిపేరు ప్రాజెక్టు తిప్పాపురం రోడ్‌లో రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనగా ఓ యువకుడు మృతి చెందాడని స్థానికులు చెప్పారు. మరో నలుగురు వ్యక్తులకు తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం జీడిపల్లికి చెందిన ముగ్గురు యువకులు ఉన్నట్లు వెల్లడించారు.

# లక్ష డప్పులు వేలాది గొంతుల కరపత్రాలు విడుదల చేసిన పొదెం

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

సామజిక న్యాయం కాంగ్రెస్ ధ్యేయం - గౌరవ పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య .భద్రాచలం పట్టణ కేంద్రం లో ఈరోజు లక్షలాది డప్పులు వేలాది గొంతుల కర పత్రాలను ఎక్స్ ఎమ్మెల్యే, పిసిసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్, డిసిసి ప్రెసిడెంట్ తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గౌరవ పొదెం వీరయ్య ఆవిష్కరించటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాద్ నడి బొడ్డున జరిగే మాదిగల సాంస్కృతిక మహా ప్రదర్శనను ప్రపంచం మొత్తం మాదిగల వైపు చూసే విదంగా చిత్రలు, చిటికెడు పుల్లలతో డప్పులతో హైదరాబాద్ రాజధానిలో ఎన్నడూ జరగని రీతిలో పెద్దలు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుకు మాదిగ, మాదిగ ఉపకులాలు ఎర్రని ఎండలో గుండెమీద డప్పు పెట్టి కొట్టడానికి మాదిగలు సిద్ధం కావాలి అని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏబీసీడీ వర్గీకరణ కట్టుబడి ఉందని, ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అసెంబ్లీలో ఆమోదించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అనగారిన కులాల హక్కుల కోసం నిరంతరం తపిస్తుందని అన్నారు. మాదిగ



మాదిగ ఉప కులాలు చేసిన న్యాయ పోరాటానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు, భద్రాచలం మండలం ఇంచార్జ్ అలవాల రాజా మాదిగ పెరియార్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు మేకల లత, జిల్లా ఉపాధ్యక్షులు కొచ్చర్ల కుమారి, కొప్పుల నాగమణి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గొడేటి వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రదీప్ కుమార్, యూత్ కాంగ్రెస్ భద్రాచలం మండలం ఉపాధ్యక్షులు కొడుతూరి ప్రేమ్ సాయి, వరుణ్ , సాంబశివరావు నాయకులు, తదితరులు పాల్గొన్నారు ...

# "ఆత్మవిశ్వాసం ధైర్యంతో క్యాన్సర్ ను జయించవచ్చు

**డాక్టర్ భుజంగ రెడ్డి, కోడిమాల శ్రీనివాసరావు**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భుజంగ రెడ్డి క్యాన్సర్ అన్నది ప్రస్తుతం మనదేశంలో విస్తృతంగా చాప కింద నీరులా విస్తరిస్తుందని ఇది ప్రమాద స్థాయి చేరుకునే లోపల మనము దీనిపై అవగాహన, చికిత్స అవసరమని రోజు వివిధ రకాల క్యాన్సర్ తో 1600మంది చనిపోతున్నారని ఈ సంవత్సరం 15 లక్షల కొత్త కేసులు నమోదయ అయ్యే అవకాశాలు ఉన్నాయని వివిధ గణాంకాలు చెబుతున్నాయని కావున ప్రతి ఒక్కరూ అప్రమత్తతతో ఉండాలని అన్నారు .కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ఒక భయంకరమైన పదమని కానీ దీన్ని తొలిదశలోనే గుర్తించగలిగితే అవగాహన, నమ్మకం, ధైర్యంతో అందుబాటులో ఉన్న మెడిసిన్స్ ట్రీట్మెంట్లతో జయించవచ్చని కావున ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల




శ్రద్ధ వహించి శరీరంలోను ఎలాంటి కొత్త కణాలు అసాధారణంగ వృద్దుచెందినట్టు అనిపిస్తే వెంటనే దాన్ని టెస్ట్ చేయించుకోవాలని తద్వారా క్యాన్సర్ నుండి కాపాడుకోవడం, నివారించుకోవడం జీవించడం జరుగుతుందని కావున ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రతి ఒక్కరూ ప్రజలకు క్యాన్సర్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టి క్యాన్సర్ మహమ్మారిని తరిమికొట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీకాంత్ వాలంటీర్లు దేవిశ్రీప్రసాద్ హరిణి హాసిని సాకేత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా సామూహిక అష్టలక్ష్మి పూజలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడి మధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభువ వెలిసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతుండైన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం యందు ఈ సంవత్సరం రథసప్తమి వేడుకలు ఎంతో వైభవపీతంగా కనుల పండగ ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో ఎంతో వైభవపీతంగా నిర్వహించచారు.

ప్రథమంగా ఈ సంవత్సరం రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోవిందరాజుల గుట్ట మెట్ల ప్రవేశ ప్రాంగణం నందు సామూహిక అష్టలక్ష్మి పూజా కార్యక్రమంలో దాదాపు 200 జంటలతో పూజా కార్యక్రమాలు నిర్వహించబడినవి ఆలయ ప్రధాన అర్చకులు వర యోగుల శ్రీనివాస స్వామి మరియు వారియోగుల అరుణ్ స్వామి వారియోగుల మురళీకృష్ణ. వర యోగుల లక్ష్మణస్వామి. వరయోగుల ప్రసాద్ మొదలైన అర్చక స్వాములు రథసప్తమి వేడుకల్లో భాగంగా పూజా కార్యక్రమాలకు విచ్చేసిన 200 మంది జంటలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థశలగోప ప్రసాదాలను అందించడం జరిగినది

ముఖ్యంగా అష్టలక్ష్మి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆలయ ప్రధాన అర్చకులు వారియోగుల శ్రీనివాస స్వామి ఎంతో పవిత్రమైనటువంటి మంగళహారతి సెట్టును మరియు పూజా సామాగ్రిని ఉచితంగానే భక్తులకు అందించడం జరిగినది

పై కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు శ్రీ మరి పెల్లి సంజీవరావు అడ్వకేట్ చేకిలం ఉపేందర్.



రుద్రోజు విద్యాసాగర్. దుబాసి అశోక్. గొంతి మోహన్ రెడ్డి. చెన్నూరి నటరాజ్. లతోపాటు భక్తులు హెడ్ కానిస్టేబుల్ సుంకరనేని చంద్రశేఖర్ పటేల్ %ా జ% సూరన్నలతోపాటు నాగవెల్లి సతీష్. మొగిలిచర్ల పుష్పలత వీరితోపాటు పెద్ద ఎత్తున మహిళా భక్తులు విచ్చేసి అష్టలక్ష్మి పూజ కార్యక్రమంలో పాల్గొని తీర్థ శతగోప ప్రసాదములు స్వీకరించి ఉచితంగా అందించిన మంగళ హారతుల స్వీకరించి ఆలయ అర్చకులకు అభినందనలు తెలియచేస్తూ రాబోతున్న రోజుల్లో ఈగోవిందరాజస్వామి దేవాలయం నందు ఇంకా ఎన్నో మంచి మంచి పూజా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరుకుంటూ ఆలయ అర్చకులను అభినందించడం జరిగినది. పిదప శ్రీ గోవిందరాజ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి వారు ఆలయ అభివృద్ధి కమిటీ వారికి మరియు అష్టలక్ష్మి పూజలో పాల్గొన్న భక్తులందరికీ మంగళాశాసనము భావించి తీర్థ శతగోప ప్రసాదములు అందించి ఆశీర్వదించారు.

# అడవులు లేనిది.. అభివృద్ధి లేదు.. అభివృద్ధి చెందలేం...

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరోఫిబ్రవరి -3

అడవులు లేనిది అభివృద్ధి లేదని, అభివృద్ధి చెందమని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం అటవీశాఖ కార్యాలయ భవన శతాబ్ది ఉత్సవాల్లో జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ డా. సి. సువర్ణ, సిసిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్ డా. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ అధికారులకు నివాళు లర్పించారు. అటవీశాఖ లో పనిచేసి పదవీ విరమణ పొందిన, శాఖలో పనిచేస్తున్న అధికారులు తమ అనుభవాలను తెలిపారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ పై డాక్యుమెంటరీ ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రకృతి ని ప్రక్కన పెట్టుకొని, ప్రకృతి వెంట నడిస్తేనే అన్ని విధాలా ప్రయోజనమన్నారు. అటవీశాఖ కార్యాలయం, కలెక్టర్ క్యాంపు కార్యాలయం, పోలీస్ కమీషనర్ క్యాంపు కార్యాలయాల నిర్మాణం వంద సంవత్సరాలకు పైగా జరిగి, ఇప్పటికి ఉపయోగం ఉన్నాయి. ఇన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పెద్దలు అద్భుతంగా పనిచేశారు కాబట్టి, మాకు అప్పుడు ఇక్కడ పనిచేసే అదృష్టం కల్గిందని భావిస్తామన్నారు. కనిపించేది కలెక్టర్, సిపి, డిఎఫ్ఓ అయిన, వారి వెనుక పనిచేసేది వందలాది మంది ఉంటారన్నారు. ప్రతి ఎకరం అటవీ భూమిని కాపాడడానికి అటవీశాఖ అహర్నిశలు కృషి చేస్తుందని కలెక్టర్ తెలిపారు. అడవులు అడవులు అవసరమా అనే భావన ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా ఉందని, అడవులు లేనిది అభివృద్ధి లేదని అన్నారు. కృత్రిమ భవనాలు, వస్తువులు కట్టుకొని కొంతకాలం సంతోషంగా వుండగలమేమో కానీ, వచ్చే తరాలకు అన్య6చేసిన వారమవుతామన్నారు. ప్రతి పండగలో ప్రకృతి ఉంటేనే అభివృద్ధి అనే నమ్మకం పెట్టుకున్నాం, అదే ఆలోచనతోనే ముందుకు వెళుతున్నామన్నారు. అడవుల కున్న విలువ, అడవుల అవసరం గురించి విస్తృత ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన, చైతన్యం తేవాలన్నారు. ప్రకృతిని తోడు పెట్టుకుంటే ఆర్థికంగా బలపడవచ్చు, ఆరోగ్యా%శీ%గా బలపడవచ్చు, వచ్చే తరాలకు ఒక మంచి ఆస్తిని ఇవ్వవచ్చన్నారు. వైల్డ్ లైఫ్, ఎకో టూరిజానికి అటవీశాఖ చేస్తున్న కృషికి సంపూర్ణ%శీ%గా సహకరిస్తామని కలెక్టర్ అన్నారు. విద్య, వైద్యం, అడవులు అందరికి ఉపయోగంగా వుంటాయని, అందరికి అభివృద్ధి ఇస్తుందని, కాని దాని విలువ కొందరికే తెలుస్తుందని అన్నారు. అందరికోసం కొందరి శ్రమ పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ విశ్రాంత అధికారులు, ఎఫ్డివో లు, ఎఫ్ఆర్వో లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సూర్యపభ వాహన సేవలో శ్రీ వెంకటేశ్వర స్వామి

**వైభవంగా బ్రహ్మోత్సవాలు**



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని బట్టల బజార్‌లో గల శ్రీ బాలాజీ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి ఈ క్రమంలో మంగళవారం ఉదయం 6.00 గం.లకు సుప్రభాతం 8.00 గం.లకు మూలమంత్ర హవనం, ఆదిత్య హృదయ హవనం.9.00 స్వామి వారు సూర్యప్రభ వాహన సేవ. 10.00 గం.లకు నూతన రథాలకు రథాలకు విరాళములు ఇచ్చిన దాతలచే క్షీరాభిషేకము గావించినారు. 11.00 గం.లకు ఎదుర్కోలు12.00 గ.లకు అన్న ప్రసాద వితరణ సా. 4.00 గం.లకు భద్రకాళి అమ్మ వారికి సారె సమర్పణ సాయంత్రం 6.30. స్వామి కల్యాణము అనంతరం తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారుకార్యక్రమము లో సేవాసమితుల సభ్యులు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారని ఆలయ ఈ.ఓ.ఎలపాటి రత్నాకర రెడ్డి, చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు గంధ గోవిందరాజులు గుమ్మడవెల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీదేవి హాస్పటల్‌లో క్యాన్సర్ రోగులకు ఉచిత వైద్య పరీక్షలు

**రోగులకు అవగాహన కల్పించిన డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి**



ఖమ్మం, నీలగిరి వార్త, ఫిబ్రవరి4:

క్యాన్సర్ వ్యాధి పట్ల రోగులు భయాందోళనలు చెందవద్దని ప్రాథమిక దశలో ఆ వ్యాధిని నియంత్రించే అవకాశం వైద్య రంగంలో ఉందని నగరానికి చెందిన శ్రీదేవి హాస్పిటల్ అధినేత డాక్టర్ బొల్లికొండ శ్రీదేవి బాధిత రోగులకు భరోసా ఇచ్చారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం స్థానిక బాలాజీ నగర్ లోని శ్రీదేవి హాస్పిటల్ లో ఖమ్మం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ), లయన్స్ క్లబ్‌ల తోడ్పాటుతో డాక్టర్ శ్రీదేవి నేతృత్వంలో మహిళా క్యాన్సర్ బాధిత రోగులకు ఉచితంగా పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి సోకిందని ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని, వైద్య రంగంలో పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ముందుగా బాధితులు మానసికంగా బలహీన పడవద్దని ధైర్యంతో ముందుకు పోవాలన్నారు. మంచి ఆహారం. డాక్టర్ల పర్యవేక్షణలో మందులు వాడుతూ ధైర్యంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 36 మంది రోగులకు అవసరమైన వైద్య పరీక్షలను ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరామ్, లయన్స్ క్లబ్ సభ్యులు, పెద్దలు దుర్గా నాగేశ్వరరావు ఏటుపూడి శ్రీనివాసరావు వెంకయ్య హలీం కుక్క రాజు శ్రీదేవి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొగిలి పాపి రెడ్డి ఫంక్షన్ హాల్ ఇల్లందు రోడ్డు







ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 4

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారి తనయుడు మన యువజన నాయకులు తుమ్మల యుగంధర్ గారి జన్మదిన వేడుకలు ఖమ్మం పట్టణంలోని మొగిలి పాపిరెడ్డి ఫంక్షన్ హాల్ లో అంగరంగ వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా అభిమానులు రక్తదాన శిబిరాలు అన్నదాన కార్యక్రమాలు మెగాహెల్త్ క్యాంపులు నిర్వహించారు.

ఈ సందర్భంగా తమ అభిమాన నాయకులు తుమ్మల యుగంధర్ గారి జన్మదిన వేడుకలను ఆయన ఆధ్వర్యంలో వేలాది అభిమానుల మధ్యల శ్రీ తుమ్మల యుగంధర్ గారు తన జన్మదిన వేడుకలలో పాల్గొని అభిమానులకు జోషిని నింపారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# అక్షరాల తోవ 7వ వార్షికోత్సవం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

**9న జెడ్పీ మీటింగ్ హాల్‌లో నిర్వహణ**

**పోటీల్లో విజేతలుగా నిలిచిన కథల, కవితల పుస్తకం అవిష్కరణ**

**ముగ్గురు కథా రచయితలకు అక్షరాల తోవ పురస్కారం**



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఫిబ్రవరి 4:
ఈ నెల 9న ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్ లో ఉదయం 10 గంటలకు జరుగనున్న సుప్రసిద్ధ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఏడో వార్షికోత్సవం వాల్‌పోస్టర్‌ను ఖమ్మంలోని న్యూఇరా స్కూల్ ప్రాంగణంలో ప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, విద్యావేత్త, సామాజిక విశ్లేషకులు ఐ.వి రమణారావు మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో అక్షరాల తోవ సాహిత్య సంస్థ చేస్తున్న సేవ ఎనలేనిదన్నారు. వర్ధమాన, ఔత్సాహిక కవులను ప్రోత్సహించడం, బాలసాహిత్యాన్ని ప్రోత్సహించేలా పాఠశాలల్లో సదస్సులు నిర్వహించడం అభినందనీయమన్నారు. 7వ వార్షికోత్సవం సభ విజయవంతం కావాలని అభిలాషించారు. అనంతరం అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ మాట్లాడుతూ 9న జరిగే వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని కోరారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన కథల, కవితల పోటీల్లో గెలుపొందిన వారి కథలు, కవితలతో రూపొందించిన పుస్తకాన్ని అవిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏటా అందజేసే అక్షరాల తోవ పురస్కారాన్ని కథల పోటీల్లో విజేతలుగా నిలిచిన ముగ్గురికి అందజేయనున్నట్లు తెలిపారు. సాహితీ ప్రియులు, పోషకులు, కవులు, రచయితలు, కళాకారులు పాల్గొని వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ఘనంగా నాయి బ్రాహ్మణ సేవ సంఘం నగరం ప్రమాణ స్వీకార మహోత్సవం



ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోఫిబ్రవరి 4
ఖమ్మం నగరంలోని మేకల భిక్షమయ్య ఫంక్షన్ హాల్ లో నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా యలమందల జగదీష్ మరియు ప్రధానకార్యదర్శిగా గుండ్లపల్లి శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేశారు. జగదీశ్ చేత నాయి బ్రాహ్మణ రాష్ట్ర సంఘం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం నగర కార్పొరేటర్లు పలువురు హాజరయ్యారు. పెద్ద ఎత్తున నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు, వారి కుటుంబ సభ్యుల మధ్య, ఎంతో ఆడంబరంగా నాయి బ్రాహ్మణ సంఘం నగర అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కమిటీ సమక్షంలో నాయి బ్రాహ్మణుల సమస్యల కోసం ఓ టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రారంభించారు. నేటి నుండి నాయి బ్రాహ్మణుల సమస్య తన సమస్య అని ఎవరికి ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని జగదీష్ హామీ ఇచ్చారు. తాను నగర అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత నాయి బ్రాహ్మణులకు ఐడి కార్డులు మంజూరు చేశామని అన్నారు . పలువురు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు నగర అధ్యక్షుడు యలమందల జగదీష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.

# బాలల రక్షణకే బాల రక్షా భవన్: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
బాలల రక్షణకే బాల రక్షా భవన్ ను ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల రక్ష భవన్ జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాల రక్షా భవన్ లోని అన్ని గదులను పరిశీలించారు. బాలల రక్షణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బాల రక్షా భవన్ లో కావలసిన వస్తువులు, కార్యాలయం కు అవసరమైన కంప్యూటర్లు, ఇతర సామాగ్రి ఏర్పాటుకు నివేదికలు అందజేయాలని మహిళా,శిశు , దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లేని నాను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బాల రక్షాభవన్ లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాలల సంక్షేమ సమితి, బాలల న్యాయమండలి, ప్రత్యేక బాలల పోలీసు విభాగం, జాతీయ బాల కార్మిక నిర్మూలనా పథకం, జిల్లా ప్రొబేషన్ ఆఫీసర్ మరియు చైల్డ్ లైన్ అన్నీ కలిపి ఒకే చోట అందుబాటులో ఉంటాయన్నారు. బాలల రక్షణకు సంబంధించిన అన్ని అంశాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పరిష్కరించాలని పేర్కొన్నారు. బాలల సంరక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ భారతీయ రాణి, డి సి డి వో హరికుమారి, సిడబ్ల్యుసి సభ్యులు సుమిత్రాదేవి, షాదిక్ పాషా, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉదయం విద్యుత్ సరాఫరాలో అంతరాయం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ లోని పలు ప్రాంతాల్లో ఈనెల 5న(రేపు), ఉదయం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ ఎస్.మల్లికార్జున్ ఒక ప్రకటనలో తెలిపారు. పోచమ్మమైదాన్, కళ్యాణ్ నగర్, టీచర్స్ కాలనీ, ఏకశిల నగర్, నవయుగ కాలనీ, గణేశ్ నగర్, బ్యాంక్ కాలనీ, డాక్టర్స్ కాలనీ–2, మట్టేవాడ, ఎల్లంబజార్, ఆదర్శనగర్, పుప్పాలగుట్ట, ఖిలావరంగల్, వసంతపూర్, దూపకుంట ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి, 11గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు..

# చారిత్రిక ఆనవాళ్లు ప్రతిబింబించేలా పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలి: జిల్లా కలెక్టర్

**యాత్రికులను ఆకర్షించేలా పాలేరు లేక్ పార్క్ వద్ద పనులు చేపట్టాలి**

**పిక్నిక్ స్పాట్ క్రింద ఖమ్మం ఖిల్లా అభివృద్ధికి చర్యలు**

ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి -04:
జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను చరిత్ర ప్రతిబింబించేలా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా అధికారులు అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పురావస్తు, పర్యాటక శాఖ అధికారులతో నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు లేక్, ఖమ్మం ఖిల్లా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సమీక్షించారు.నేలకొండపల్లి బౌద్ధ స్థూపం, పాలేరు పార్క్, ఖమ్మం ఖిల్లా వంటి పలు పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చేపడుతున్న చర్యల గురించి కలెక్టర్ వివరాలు తెలుసుకుని అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌హముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చారిత్రాత్మక ప్రాంతాల వద్ద సిమెంట్ కట్టడాలను తగ్గించాలని, అక్కడ చేపట్టే ప్రతి అభివృద్ధి పనిలో మన చరిత్ర ప్రతిబింబించేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. చారిత్రక ప్రాంతాల సందర్శకులకు మన చరిత్ర తెలిసే విధంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అన్నారు. బౌద్ధ స్తూపం వద్ద ఓపెన్ ఎయిర్ మ్యూజియం ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని, అక్కడ వాకింగ్ పార్క్ ఏరియా అభివృద్ధి చేయాలని కలెక్టర్ సూచించారు. రాతి శిల్పాల ప్రదర్శనకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఆర్కిటెక్చర్ వి. సత్య శ్రీనివాస్, సీనియర్ ఇంజనీర్ వెంకటేష్, టూరిజం శాఖ డి ఇ లు ఎన్. రామకృష్ణ, ఎం. వి. శ్రీధర్, పురవాస్తు శాఖ ఏడి లు బి. మల్లు నాయక్, ఎన్. నర్సింగ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# మహిళ ప్రాంగణం విద్యార్థినులకు ప్రత్యేక అభినందనలు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**జిల్లా కలెక్టర్ ను కలిసిన మహిళా ప్రాంగణం విద్యార్థినులు**

ఖమ్మం నీలగిరి వార్తా బ్యూరోఫిబ్రవరి -4
ఎం.పి.హెచ్.డబ్ల్యూ. ఫలితాలలో రాష్ట్ర, జిల్లా స్థాయిలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన మహిళా ప్రాంగణ విద్యార్థినులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్‌హముజమ్మిల్ ఖాన్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షా ఫలితాల విడుదల నేపథ్యంలో రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులను సాధించిన ఖమ్మం మహిళా ప్రాంగణ విద్యార్థినులు మంగళవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌ను కలిసారు.రాష్ట్ర స్థాయిలో జరిగిన ఎం.పి.హెచ్.డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో ఫస్ట్ ఇయర్ మొదటి పది ర్యాంకులలో 1,6,8,10 స్టేట్ ర్యాంకులు, రెండవ సంవత్సరం సంబంధించి రాష్ట్ర స్థాయిలో స్టేట్ 2 నుంచి 12 ర్యాంకులను, అలాగే జిల్లా స్థాయిలో మొదటి పది



ర్యాంకులను మొదటి, రెండవ సంవత్సరం ఖమ్మం మహిళా ప్రాంగణం విద్యార్థినులకు వచ్చాయని మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత జిల్లా కలెక్టర్ కు వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎం.పి.హెచ్. డబ్ల్యూ (మల్టీ పర్పస్ హెల్త్ వర్కర్) పరీక్షలలో అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. విద్యార్థినులు జీవితంలో మరింత ఉన్నత స్థానానికి ఎదగడం లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు.
మనం చదివిన కోర్సుల ద్వారా ఏ పోటీ పరీక్షలకు హాజరు కావచ్చు, ఏ రంగాలలో ఎదగవచ్చుహవిద్యార్థినులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వ రంగంతో పాటు ఇతర ఉద్యోగ అవకాశాలను సైతం విద్యార్థినులు పరిశీలించి వాటిని చేపట్టేందుకు ముందుకు రావాలని అన్నారు. మన చదువుకు ఎటువంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి తెలుసుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. లభించిన ఉద్యోగాన్ని చేస్తూనే సాయంత్రం కొంత సమయం అదనపు కోర్సులు చదివి జీవితంలో మరింత ఎదిగేందుకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు సాయంత్రం కొంత సమయం క్రీడలకు కేటాయించాలని, ఆ దిశగా విద్యార్థినులకు అవసరమైన సదుపాయాలను సిబ్బంది కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేత, నాగసరస్వతి, స్పందన, హిమబిందు, మల్లిక, విజయ్ కుమార్, సుకన్య, మౌనిక, లాలయ్య, దుర్గా రావు, విద్యార్థినులు, తదితరులు ఉన్నారు.

# చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో ధర్నా



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిపాలన భవనము ముందు శ్రీ సాయి లక్ష్మీ ట్రేడర్స్ ఆడ్తి దుకాణం యజమాని న కడారి సదానందం ఆకస్మిక మరణమునకు చింతిస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని 2 నిమిషాలు మౌనం పాటించి వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించడం జరిగినది.ఈ సంతాప సభ అనంతరము వ్యవసాయ మార్కెట్ లోని యార్డులలో క్లీనింగ్ లేక మిర్చి ఇతర రైతు సరుకుల రాకతో, రవాణా వాహనాలతో, మిర్చి ఘాటు , దుబ్బ, ధూళి తో గుమస్తాలు, దడువాయిలు,రైతులు,హమాలీ కార్మికులు వ్యాపారులు అనారోగ్యము పాలై మరణాలు సంభవిస్తున్నాయని ఇలాంటి అత్యవసర సమయాలలో బాధితులకు చికిత్స చేయడానికి 24 గంటలు మార్కెట్ లో డాక్టర్స్ అందుబాటులో ఉంచాలని బాధితులను హాస్పిటల్ కు తరలించడానికి ఆంబులెన్స్ సౌకర్యము కల్పించాలని చాంబర్ ప్రతినిధులు పలు కార్మిక సంఘాల నాయకులు కోరినారు. అంతియేగాక మార్కెట్ లో మౌలిక సదుపాయాల కొరతతో వైఫైలేక పి.ఓ.ఎస్ యంత్రాలు సరిగ్గా పనిచేయక కాంటాలు లేటు కావడం, దొంగతనాలు చోటు చేసుకోవడం నిత్యకృత్యముగా మారినదని, కావున మౌలిక సదుపాయాలు సమకూర్చాలని పలుమార్లు లిఖితపూర్వకముగా మార్కెట్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు విజ్ఞప్తులు చేసినప్పటికీని, పెడచెవిన పెడుతూ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఇలాంటి ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగా నల్ల బ్యాడ్జ్ లు ధరించి ధర్నా నిర్వహించడం జరిగినది. దీనిపై స్పందించిన మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీబాయి జిల్లా కలెక్టర్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి తో ఫోన్ లో సంప్రదించి మూడు రోజులలో సమావేశము ఏర్పాటు చేసి చర్చించి తక్షణమే మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా కల్పిస్తామని హామీ ఇచ్చినారు. వారి హామీ మేరకు నిరసన ధర్నా కార్యక్రమం విరమించడం జరిగినది.
ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మొగిలి చంద్రమౌళి , ప్రధాన కార్యదర్శి మడూరి వేద ప్రకాష్ , సంయుక్త కార్యదర్శి సాగర్ల శ్రీనివాస్ , కోశాధికారి అల్లే సంపత్ మెయిన్ బాడీ కార్యవర్గ సభ్యులు వివిధ సెక్షన్ల అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గము, చాంబర్ గౌరవ సభ్యులు, గుమస్తా ,దడువాయి, హమాలి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొనడం జరిగినది.

# ప్రశ్నించే వారిని నిర్మూలించాలనుకోవడం మూర్ఖత్వమే

**- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య**

**- భద్రాచలంలో ఘనంగా ప్రారంభమైన**

**పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్**

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త
దేశంలో తాడిత, పీడిత, ఆదివాసీ అట్టడుగు పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తూ, ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్న ప్రజాస్వామిక వాదులను, కవులు, కళాకారులు, విప్లవ కమ్యూనిస్టులను నక్సలైట్ల పేరిట భౌతికంగా నిర్మూలించాలనుకోవడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రాక్షస మూర[illegible]త్వపు చర్యలకు నిదర్శనాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు.మంగళవారం భద్రాచలం పట్టణంలోని బత్తుల నగర్ లో పి.డి.ఎస్.యు. (ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత) తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ ఘనంగా ప్రారంభమైనాయి.ఈ జనరల్ కౌన్సిల్ ను ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, దేశ సంపదను అంబానీ, ఆదాని, టాటా, బిర్లా లాంటి కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ
పేద, మధ్యతరగతి ప్రజల అభివృద్ధిని, సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.
దేశంలో మతోన్మాద కుంపట్లు రాజేసేందుకే
విద్య రంగాన్ని కాషాయీకరిస్తున్నదని, కుల, మత,



భాషాధిపత్యాలను పునరుద్ధించేందుకు విద్యారంగంలో సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 దేశ లౌకిక, ప్రజాస్వామ్య, సమానత్వ స్ఫూర్తికి విరుద్ధమైనదని అన్నారు. జనరల్ కౌన్సిల్ ప్రారంభానికి ముందు పి.డి.ఎస్.యు. రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ బిగిపిడికిలి జెండాను ఆవిష్కరించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్ విప్లవ విద్యార్థి అమరవీరులను స్మరిస్తూ సంతాప తీర్మానం ప్రవేశపెట్టి, ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.
సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కెచ్చల రంగారెడ్డి,హన్మేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, కాంపాటి పృథ్వి, ఎస్. అనిల్, నరేందర్, భాస్కర్, రాష్ట్ర సహాయ కార్యదర్శిలు అఖిల్, ప్రవీణ్, సాయి, కోశాధికారి సురేష్, రాష్ట్ర నాయకులు నరేందర్, వెంకటేష్, సీతారాం, అజయ్, సంధ్య, కావ్య, రాకేష్, మహేందర్, భద్రాచలం డివిజన్ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి తిరు కళ్యాణ మహోత్సవం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి బట్టల బజార్లో గల శ్రీ బాల నగరం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామి వారి ఎదుర్కోళ్ళు కార్యక్రమాన్ని నిర్వహించారు. స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి వందలాదిమంది భక్తులు హాజరయ్యారు. ఈ మేరకు ఆలయ ఈవో రత్నాకర్ రెడ్డి, చైర్మన్ పరాశరం



శ్రీనివాసచార్యులు తెలిపారు.స్వామివారి కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థపసాదాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం




ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 4:
బిఆర్ఎస్ పార్టీ నాయకుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికమని ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఇల్లందు పట్టణంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నుండి ఎలాంటి పిలుపు ఇవ్వకపోయినా గానీ తప్పుడు సమాచారంతో అసెంబ్లీ ముట్టడిస్తున్నామని తప్పుడు ఆరోపణలతో పార్టీ తనతో పాటు, నాయకులు సిలివేరి సత్యనారాయణ, జేకే శ్రీను, అబ్దుల్ నబిని అక్రమ అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యానికి తూట్లు పొడవడమేనని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన హామీలను నెరవేర్చక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పక్కన పెట్టినందుకు, నిరంతరం ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండబెడుతూ ప్రశ్నిస్తున్న భారత రాష్ట్ర సమితి నాయకులను టార్గెట్ చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయడంపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్రద్ధ పెట్టాలని ప్రతిపక్ష నాయకులను ఏ విధంగా ఇబ్బంది పెట్టాలో ఎప్పుడు ఎలాంటి కేసుల్లో ఇరికించాలని తప్పుడు ధోరణిని ఇకనైనా మానుకొని ప్రజా సంక్షేమంపై శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఉద్యమం నుంచి వచ్చిన వారం కేసులు మాకు కొత్తవి కాదని, ఆనాడు తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగానికైనా సిద్ధపడ్డ వారం ఈ ఉడత బెదిరింపులకు, పిట్ట బెదిరింపులకు అదిరేది లేదు బెదిరేది లేదని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ప్రజాక్షేత్రంలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు.

# సమగ్ర సమాచారంతో డిపిఆర్ రూపొందించండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే.**

**కన్సల్టెన్సీ, ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం.**



స్టాఫ్ రిపోర్టర్ వరంగల్.
సమగ్ర సమాచారంతో డిపిఆర్ రూపొందించాలని బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు.మంగళవారం కమిషనర్ క్యాంపు కార్యాలయంలో యు జీ డి (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) డిపిఆర్ రూపకల్పనపై కన్సల్టెంట్ ప్రతినిధులు, బల్దియా ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బల్దియా పరిధి లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పరిధి లోకి వచ్చే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని డి పి ఆర్ తయారు చేయాలని 66 డివిజన్ లలో గల ఎస్ టి పి లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి వాటి సమాచారం పొందుపరచి త్వరిత గతిన డి పి ఆర్ తయారు చేసి అందజేయాలని కన్సల్టెంట్ ప్రతినిధులకు కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఈ ఈ లు రవికుమార్ శ్రీనివాస్ సంతోష్ బాబు మహేందర్ కన్సల్టెంట్ ప్రతినిధి మనోజ్ అగర్వాల్ పాల్గొన్నారు.

# బీసీల సర్వే తప్పులతడక ఎంపీ రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వం 2011లో జరిపించిన లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షల 3674కాగా,2014 సమగ్ర కుటుంబ సర్వే (%ాఖూ%) ప్రకారం 3 కోట్ల 68లక్షల 76వేల 544, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన సర్వేలో జనాభా 3 కోట్ల 70 లక్షల 77 వేల 544 గా నమోదయ్యిందన్నారు.పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో జరిపించిన %ాఖూ% ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా,అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడించడం, 6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన చెందారు.బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రిమండలి ఆమోదించడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచారమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు.రాజ్యాధికారంలో బీసీలను భాగస్వాములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు.బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక ప్రబల నిదర్శనమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు,యాదవ, ముదిరాజ్,కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం,రాజ్యాధికారంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తంచేశారు.కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని, ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో 4 గురు బీసీలకు స్థానం కల్పించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ

భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులపై సంబంధిత హెచ్ఎం, వార్డెన్లు, సబ్జెక్ట్ టీచర్లు ప్రత్యేక దృష్టి సారించి పిల్లలందరూ అత్యుత్తమ మార్పులతో పాసయ్యేలా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

మంగళవారం నాడు బూర్గంపాడు మండలం ఉప్పు సాఖ గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని పరిసరాలు , తరగతి గదులు, అపరిశుభ్రంగా ఉండడం మరియు సైన్స్ ల్యాబ్ నిర్వహణ తీరు సరిగా లేకపోవడంతో హెచ్ఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పదవ తరగతి పిల్లలతో ప్రత్యేకంగా సమావేశమై పాఠశాలలో సౌకర్యాలు గురించి అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన మెనూ అమలు చేస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ పదవ తరగతి వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్నందున పిల్లలందరూ మనసులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని చదువుపై దృష్టి సారించి భయం లేకుండా పరీక్షలు రాయాలని, అందుకు సంబంధిత ఉపాధ్యాయులు పదవ తరగతి పిల్లలలో సబ్జెక్టులలో వెనుకబడ్డ పిల్లలకు ప్రత్యేక తరగతులు తీసుకోవాలని, ప్రతి రోజు క్రమం తప్పకుండా ఉదయము, సాయంత్రము స్టడీ అవర్స్ తప్పనిసరిగా నిర్వహించి పిల్లలలో ఉన్న పరీక్షల భయాన్ని పోగొట్టాలని




అన్నారు. అలాగే స్లీప్ టెస్ట్ నిర్వహణ సక్రమంగా జరగాలని, పిల్లలందరుకు మెనూ ప్రకారం పౌష్టికరమైన ఆహారం అందేలా చూడాలని, పరిసరాలు ఎప్పుడు శుభ్రంగా ఉండాలని, డార్మెటరీ, డైనింగ్ హాల్, వంటగది, స్టోర్ రూమ్ ప్రతిరోజు శుభ్రం చేయాలని, వంట చేసే సిబ్బంది శుభ్రత పాటించాలని అన్నారు. పిల్లలు ఎవరికి ఎటువంటి సెలవులు ఇవ్వకూడదని, పరీక్షలు అయ్యేవరకు ఎవరు పాఠశాల విడిచి పోకుండా చూసే బాధ్యత సంబంధిత హెచ్ఎం చూసుకోవాలని అన్నారు. హెచ్ఎం, వార్డెన్, సిబ్బంది అందరూ స్థానికంగా ఉండాలని అన్నారు. అనంతరం సైన్స్ ల్యాబ్ మరియు కంప్యూటర్ క్లాసులను పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం భీమ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ శివ పై కేసు నమోదు చేసిన పోలీసులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సోమవారం రోజున సాయంత్రం అందజ 6 గంటల నుండి %ఎబ ఇ% రోడ్డు దగ్గర హనుమకొండ ట్రాఫిక్ పోలీస్ వారు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేయుచుండగా సుమారు 8 గంటల సమయంలో గంధం శివ అను వ్యక్తి మద్యం త్రాగి తన కార్ ని నడుపుకుంటూ రాగ పోలీస్ కానిస్టేబుల్ అయినా రమేష్ అట్టి వాహనాన్ని అపి %వా×% యుగంధర్ దగ్గరికి తీసుకొని రాగ %వా×% బ్రీత్ %ఖుఋశ్రీఎంవతీ% మిషన్ తో టెస్ట్ చేస్తుండగా అట్టి శివ ఎస్సై ని రమేష్ కానిస్టేబుల్ దూర్భాషాలాడుతూ నెడుతూ నేనెవరో తెలుసునా అడ్వకేట్ నిఅంటూ ఇక్కడ మిమ్మల్ని ఎవరు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు చేయమన్నారు మీకు ఏమైనా ఆర్డర్స్ ఉన్నాయా చూపించండి అంటూ న్యూసెన్స్ క్రియేట్ చేశాడు. నాకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ చేస్తే నాలుగు రోజులు కోర్ట్ బంద్ చేసి నా తడాకా చూపిస్తాను అంటూ నానా హంగామా చేయగా, మేము అతనిని ఎంత రిక్వెస్ట్ చేసిన ఊదకుండ న్యూసెన్స్ చేయడం తో పాటు మా విధులని అడ్డుకోవడం తో సదరు వ్యక్తి ని కార్ ని హనుమకొండ పోలీస్ స్టేషన్ లో తదుపరి చర్య గురించి సీఐ కి అప్ప జెప్పగా అతనిపై %జతీ. చీశీ 74/2025 ఖ/వవష 132 దీమీ% సెక్షన్ 185(%ఖ) వీ. ఎూఆష% ప్రకారం కేసు నమోదు హనుమకొండ పోలీసులు తెలిపారు.

# పేదల పెన్నిధి కాసాని ఐలయ్య

ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 4:

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సభ్యులు కాసాని ఐలయ్య సంతాప సభ ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఏలూరి భవన్ లో మునిగంటి లక్ష్మీ అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సభలో సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులుఏ జె రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ... కాసాని ఐలయ్య కొత్తగూడెంలో అనేక ప్రాంతాలలో గుడిసెల పోరాటాలు ఉధృతంగా చేసి అనేక చోట్లలో వేలాది మంది పేద ప్రజలతో గుడిసెలు వేయించి ఆనేక మందికి ఇళ్ళ స్థలాలు ఇప్పించిన మహనీయుడు కాసాని ఐలయ్య అని అన్నారు. సుజాతనగర్ గ్రామ పంచాయతీకి ఆయనతో పాటు, ఆయన సతీమణి లక్ష్మీ సర్పంచ్ గా చేశారని ఆయన తెలిపారు. ఆనేక వ్యవసాయ కూలీ పోరాటాలు ఉధృతంగా చేసిన మహనీయుడు కాసాని ఐలయ్య అని అన్నారు. అలాంటి మహా నేత కాసాని సంతాప సభలు ఈ నెల మొదటి వారం రోజులు జరపాలని సీపీఎం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నిర్ణయించిందని అందులో భాగంగా మంగళవారం



ఇల్లందులో సంతాప సభ నిర్వహించారు. ఈ సభలో పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి, పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, తాళ్లూరి కృష్ణ, మన్యం మోహన్ రావు, ఆలేటి సంధ్య,మాదరపు వెంకటేశ్వర్లు, కే మరియా, కోడెం బోస్,ఎం డి అబ్బాస్, తాళ్లూరి పద్మ, కడారి వెంకటమ్మ, తాండ్ర కాంత, సంతోష, కమల, హసీనా తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ప్రకటించిన సింగరేణి యాజమన్యం



ఇల్లందు నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 4:

సింగరేణి సంస్థ ఇల్లందు జిఎం కార్యాలయం నందు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఇల్లందు ఏరియాలో వివిధ గనులు మరియు విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్దేశించి మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరంలో 72.00 మిట్రిక్ టన్నులుగా నిర్ణయించబడిందని జనవరి, 2025 వరకు సాధించిన లక్ష్యం 57.59 మిట్రిక్ టన్నులు కాగా, లక్ష్యం 3.86 మిట్రిక్ టన్నుల లోటు ఉందన్నారు. మిగిలిన రెండు నెలల 01.02.2025 నుండి 31.03.2025 వరకు ఇంకా 18.27 మిట్రిక్ టన్నులు సాధించాల్సి ఉందని నెలవారీ బొగ్గు రవాణా లక్ష్యం గా హాజరు శాతం పెంచుకుంటు మరియు లక్ష్యసాధన ఆధారంగా ప్రత్యేక ప్రోత్సాహక బహుమతులు ఇవ్వలని సింగరేణి యాజమన్యం నిర్ణయించడం జరిగిందని తెలిపారు బొగ్గు ఉత్పత్తి చేసే ఓ.సి. గనులు, సిహెచ్పీలు/సీఎస్పి లలో పనిచేసే అన్ని ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగులకు 01.02.2025 నుండి 31.03.2025 వరకు ఓ.సి. గనులు, సి.హెచ్.పి.లలో పనిచేసే ఉద్యోగులు నెలవారీ బొగ్గు పంపిణి లక్ష్యాన్ని సాధించడం మరియు ప్రతి ఉద్యోగి నెలలో కనీసం 22 మస్టర్లు హాజరు కలిగి ఉండాలన్నారు. హాజరు కలిగి ఉన్న ఉద్యోగులకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడును అని అన్నారు. ఉద్యోగులందరు యంత్రాల పని గంటలను సద్వినియోగం చేసుకోవాలని రక్షణ తో కూడిన ఉత్పత్తి చేయాలనీ అలాగే హాజరు శాతం పెంచాలని సింగరేణి పురోభివృద్ధికి కృషిచేయాలని అన్నారు.

# టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులను కలిసిన ఇల్లందు నాయకులు



ఇల్లందు నీలగిరి వార్తా ప్రతినిధి ఫిబ్రవరి 4:

తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు, జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులను ఇల్లందు తెలుగుదేశం పార్టీ మాజీ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చందావత్ రమేష్ బాబు, సీనియర్ నాయకులు కారు నరసన్న మంగళవారం హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బక్కని నరసింహులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తెలంగాణలో బలంగా ఉందని ఇల్లందు నియోజకవర్గంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారిని అభినందించారు. పార్టీని సంస్థాగతంగా నిర్మాణం చేయాలని టిడిపి తీసుకువచ్చిన క్లస్టర్ విధానాలపై నాయకులకు కార్యకర్తలకు అవగాహన కల్పించి గ్రామస్థాయి నుండి పార్టీని బలోపేతం చేయాలని సూచించి పార్టీ క్లస్టర్ విధివిధానాల పత్రాలను వారికి అందించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల పక్షాన పని చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ముద్రణ వంశం మాట్లాడుతూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో ఇల్లందు నియోజకవర్గంలో పార్టీని మరింత భలోతం చేస్తామని తనపై ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు తుమ్మల యుగంధర్ మార్కెట్ కమిటీ చైర్మన్

**ఖమ్మం జిల్లా సమగ్ర అభివృద్ధి ప్రదాత గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్**



ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 4

పుట్టినరోజు వేడుకలనఖమ్మం నగర బీసీ సెల్ చైర్మన్ బాణాల లక్ష్మణ్ ఆధ్వర్యంలోలి 3 టౌన్ ప్రాంతంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు



ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట ఇస్తే తప్పని తత్వం ఉన్న మహా నాయకునీ కుమారుడు తుమ్మల యుగంధర్ తండ్రి మార్గంలోనే పయనిస్తూ తండ్రికి తగ్గ తనయుడిగా కీర్తింపబడుతున్నాడు ఈరోజు అతని పుట్టినరోజు వేడుకలు జిల్లా వ్యాప్తంగా ప్రతిపల్లె ప్రతి పట్టణం ఎల్లలు లేని సంతోషంతో ప్రజలు జరుపుకుంటున్నారు దీనికి కారణం ఆ కుటుంబం ఈ జిల్లాకు చేసిన అభివృద్ధి సంక్షేమం .

40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ జీవితంలో మచ్చలేని మహానాయకుడుగా కొనసాగుతున్న తుమ్మల గారు వారి తనయుడిని కూడా అదే బాటలో పయనింప చేస్తూ అందరి మన్ననలను పొందుతున్నారు .వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో ఉన్నతమైన శిఖరాలను అధిరోహించాలని కో

# శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో నూతన రథాలకు పూజలు



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం నూతనంగా నిర్మించిన రెండు రథాలకు ఘనంగా పూజలు నిర్వహించారు దాతల సహకారంతో సుమారు 15 లక్షల రూపాయల విలువ కలిగినటువంటి రథాలకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈవో రత్నాకర్రెడ్డి తెలిపారు.ఎంతోమహిమాన్వితమైనటువంటి శ్రీ బాలానగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నూతనంగా రెండు కొత్త రథాలను నిర్మించడం ఉపయోగంలోకి తెచ్చిన, సహకరించిన దాతలు అందరికీ భక్తులు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా రథ పూజలో పలువురు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసచార్యులు, గుమ్మడవెల్లి సత్యనారాయణ, గందె గోవిందరాజులు, పాలారపు కృష్ణమూర్తి తో పాటు ఆలయ అర్చకులు, సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రాబోయే వేసవిలో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రణాళికలు రూపొందించు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఎన్పీడీసీఎల్, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లతో ప్రభుత్వ ఆసుపత్రులలో నిరంతర విద్యుత్ సరఫరాకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ అత్యవసర ఆసుపత్రులలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా మహాత్మా గాంధీ ఆసుపత్రిలోని జనరేటర్ లను ఎప్పటికప్పుడు ఆటోమోడ్ లో ఉంచుతూ సక్రమంగా పనిచేసే విధంగా పర్యవేక్షించాలని అన్నారు.ప్రభుత్వ సికేఎం ప్రసూతి ఆసుపత్రి , ప్రాంతీయ కంటి ఆసుపత్రుల జనరేటర్లను మ్యానువల్ నుండి ఆటో మోడ్లో ఉండేలా వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికితోడుగా ప్రభుత్వ ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో, జనరేటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ మధుసూదన్ రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు, పర్యవేక్షకులు కిషోర్, పద్మావతి, ఆర్ ఎం ఓలు మురళి, వంశీ ప్రియ, సత్యజిత్ రే, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికా రంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయం

ఖమ్మం నీలిగిరి వార్త బ్యూరో ఫిబ్రవరి 4

రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన కులగణన సర్వే తప్పులతడకగా,కాకి లెక్కలతో అశాస్త్రీయంగా ఉందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం 2011లో జరిపించిన లెక్కల ప్రకారం తెలంగాణ జనాభా 3 కోట్ల 50 లక్షల 3674కాగా,2014 సమగ్ర కుటుంబ సర్వే (ఎస్ కె ఎస్)ప్రకారం 3 కోట్ల 68లక్షల 76వేల 544, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన సర్వేలో జనాభా 3 కోట్ల 70 లక్షల 77 వేల 544 గా నమోదయ్యిందన్నారు.పదేళ్లలో తెలంగాణ జనాభా కేవలం 2లక్షలు మాత్రమే పెరిగిందని ఈ ద్వారా పేర్కొనడం విడ్డూరంగా ఉందని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 2014లో జరిపించిన ఎస్ కె ఎస్ ప్రకారం బీసీలు (ముస్లింలలోని బీసీలు కాకుండా) 52% అని నిర్ధారణ కాగా, అదిప్పుడు 46%శాతమేనని ప్రభుత్వం వెల్లడిం చడం, 6% తగ్గించి చూపడం దారుణమని ఆవేదన చెం దారు. బీసీల జనాభాను తగ్గించి చూపడమే కాక,ఈ తప్పులతడక సర్వే నివేదికను మంత్రి మండలి ఆమోదిం చడం, చట్టసభల్లో ప్రవేశపెట్టి ప్రజలకు తప్పుడు సమాచా రమిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడం తీవ్ర అభ్యంతరకరమన్నారు. రాజ్యాధికారంలో బీసీలను భాగస్వా ములను చేయాలన్న చిత్తశుద్ధి అధికార పార్టీలో పూర్తిగా లోపించిందని ఎంపీ వద్దిరాజు మండిపడ్డారు.కామారెడ్డి డిక్లరేషన్ను అమలు చేసే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి ఏ కోశానా కూడా లేదనేది ఈ అశాస్త్రీయ కులగణన సర్వేతో తేటతెల్లమయ్యిందన్నారు. బీసీల పట్ల కాంగ్రెస్ పాలకులకు చాలా చులకన భావం నెలకొందని చెప్పడానికి మంత్రిమండలి కూర్పే ఒక



ప్రబల నిదర్శనమని ఎంపీ రవిచంద్ర చెప్పారు.బీసీలలో అత్యధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపు,యాదవ, ముదిరాజ్, కుర్మలకు మంత్రివర్గంలో చోటివ్వకపోవడం, రాజ్యాధికా రంలో న్యాయమైన వాటా దక్కకపోవడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. కులగణన సర్వేలో చోటుచేసుకున్న తప్పులను వెంటనే సరిదిద్దాలని, ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్స్ కల్పించాలని, కేబినెట్ విస్తరణలో 4 గురు బీసీలకు స్థానం కల్పించాలని ఎంపీ వద్దిరాజు కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో తీవ్ర అన్యాయానికి గురవుతున్న బీసీలను బీఆర్ఎస్ మరింత సంఘటితపరుస్తూ న్యాయమైన హక్కులు,వాటా కోసం నిరంతరం పోరాడుతుందని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద 'రెసి' బిల్డింగ్



చైనా హాంగ్జౌ నగరంలోని రీజెంట్ అనే అపార్ట్మెంట్ ప్రపంచం లోనే అతి పెద్ద రెసిడెన్షియల్ గా బిల్డింగ్ పేరు గాంచుతోంది. ముప్పై తొమ్మిది (39) అంతస్థులు ఉన్న ఆ అపార్ట్మెంట్లో 20 వేల మంది ప్రజల నివాసం ఉంటున్నారని అక్కడి నిర్మణ సంస్థలు తెలుపుతున్నాయి. అయితే ప్రపంచంలోనే అతి ఎత్తైన భవనం మాత్రం దుబాయ్లోని బుర్జ్ ఖలీఫాగా గుర్తిస్తున్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు



నీలిగిరి వార్త

బోధన్ పట్టణంలోని రాకాసిపేట్ ప్రాంతంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మాఘ మాస శుద్ధ సప్తమి సందర్భంగా మంగళవారం ఆలయంలో రథసప్తమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆచారం ప్రకారంగా ప్రతియేట నిర్వహిస్తామని కమిటి సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు తోకల సాయన్న, పోశెట్టి, సంతోష్ గౌడ్, ఏషాల రవీందర్, బిల్ల శంకర్, ఆలయ ప్రధాన అర్చకులు రాచప్ప మహారాజ్, అర్చకులు శివప్ప, రాచప్ప, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి పారిశ్రామిక వాడలో అగ్నిప్రమాదం?

నీలిగిరి వార్త/హైదరాబాద్:

హైదరాబాద్లోని చర్లపల్లి పారిశ్రామిక వాడలో ప్రమాదవసత్తుఈరోజు సాయంత్రం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పారిశ్రామికవాడలోని ఓ కెమికల్ ఫ్యాక్టరీలో మంటలు చెలరేగాయి. మంటలు భారీగా ఎగసిపడుతూ ఉండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. మంటల ధాటికి కెమికల్ ఫ్యాక్టరీలోని రసాయన డ్రమ్ములు పేలిపోతున్నాయి. అగ్ని ప్రమాదం కారణంగా ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ విస్తరించింది. దీంతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

